ప్రతి అక్షరం - ప్రజల కోసం
# రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 136
ఆదివారం 17 నవంబర్ 2024
చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్
HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## మైక్ టైసన్‌ను మట్టి కరిపించిన 27 ఏళ్ల యూట్యూబర్



.. వివరాలు 7లో

## బాజాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత

ఉగ్రవాదులు భారత్‌ను భయపెట్టలేరు

ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉంటుంది

హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ (రోమింగ్ న్యూస్) : ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరారు. ఉగ్రవాదులు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేకపోతు న్నారన్నారు. భయం భయంగా జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మోడీ అన్నారు.శనివారం హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని ఉగ్రవాదం, అభివృద్ధి, ప్రభుత్వ విధానాలపై కూలంకషంగా చర్చించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను వీక్షించిన ఆయన ఆ ఘటనపై స్పందించారు. "ఈ రోజు నేను 26/11 దాడికి సంబంధించిన నివేదికలను ఎగ్జిబిషన్‌లో చూశాను.

మిగతా 2 లో

### శంషాబాద్ విమానానికి బాంబు బెదిరింపు



02



### రెచ్చగొట్టే ప్రసంగాలు

ఓవైసీ బ్రదర్స్‌పై ఈసీకి ఫిర్యాదు

ఎలక్షన్ ఆఫీసర్, పోలీసు కమిషనర్‌కు శివసేన లేఖ

02

### ఎన్నికల వేళ పరస్పర విమర్శలు

ఎన్నికల సంఘానికి బిజెపి, కాంగ్రెస్ ఫిర్యాదు

సంయమనంగా ఉండాలంటూ ఇసి లేఖ

02

## తెలంగాణ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసింది

### శిండే, అజిత్ పవార్ గుజరాత్ గులాంలు



- ప్రజా తీర్పును శిండే, అజిత్ పవార్ కాలరాసారు
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం
- ఏడాది కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం
- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి

శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజవర్గం గుగ్గూస్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. ?మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. ఏడాది కాలంలో తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని క్లారిటీ ఇచ్చారు. ఈ దేశంలో గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ ఏడాది కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు.

**చంద్రాపూర్ (రోమింగ్ న్యూస్) :** మహారాష్ట్రలో ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే, అజిత్ పవార్ కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రాపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ పడ్ వేకర్ ను 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ప్రవీణ్ ను గెలిపిస్తే మీకు ఇక్కడ ఒక అన్న ఉంటారు.. హైదరాబాద్ లో మరో అన్నగా నేను ఉంటా అన్నారు.

మిగతా 2 లో



### కుల, మతాలకు అతీతంగా బీఆర్ఎస్ పాలన

బీఆర్ఎస్ సామాన్య శక్తి కాదు..

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- గులాబీ గూటికి కాంగ్రెస్ నేతలు
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్

4 లో

### మూసీ బాధితులకు బిజెపి అండ

బాధితులతో కలిసి నిద్రపోతున్నా: కిషన్ రెడ్డి



02

## లగచర్ల ఘటనలో మహిళలపై అత్యాచారం

- ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు
- ఇలాంటి ఘటనలు సహించబోమన్న ఛైర్మన్



## లగచర్ల దర్యాప్తు ముమ్మరం

- మరో 8 మంది అరెస్టు
- కలెక్టర్‌కు అదనపు భద్రత

వికారాబాద్, (రోమింగ్ న్యూస్) : లగచర్లలో అధికారులపై దాడి కేసు దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. తాజాగా మరో 8 మందిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వీరిని పరిగి పోలీసు

2 లో

### ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌కే పరిమితమైంది

పదకొండు నెలల్లో మెరుగైన పాలన



04

కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు

విద్యావిధానం మారాలనే యంగ్ ఇండియా స్కూల్ల ఏర్పాటు

తెలంగాణ పీసీసీచీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్



02

## నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు

- రెండు రోజుల పాటు 3 పరీక్షల నిర్వహణ
- రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల ఏర్పాటు
- హాజరుకానున్న 5.36 లక్షల అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు

### రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది?

- విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా?
- ఏబీవీపీ నాయకులపై దాడి చేయడం దుర్మార్గం
- ట్రిపుల్ ఐటీ ఘటనలపై కేంద్ర మంత్రి బండి సంజయ్

02





### కిషన్ రెడ్డి తెలంగాణ బిడ్డేనా?

04

డిఎన్ఏ పరీక్ష చేయించుకుంటే మంచిది

మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
17 నవంబర్
2024





## తెలంగాణ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసింది

మొదటి పేజీ తరువాయి

ఇక రేపు ఇక రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్‌పూర్ నుంచి నాందేడ్ చేరుకుంటారు. నయాగావ్, భోకర్??, పోలాపూర్? నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ప్రచారం అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్ కు తిరిగి రానున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. ఈ నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్ తరపున ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ,



ప్రియాంక గాంధీ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి తరపున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేస్తున్నారు. తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్డీయే నుంచి కేంద్రమంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రచారంలో సందడి చేశారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ముంబైలో బీజేపీ నేతలు తమ మిత్రపక్షం ఏపీ సీఎం చంద్రబాబు బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను ప్రచారానికి ఆహ్వానించారు. ఈనేపథ్యంలో నేడు పవన్ కళ్యాణ్ ప్రచారం చేపట్టారు.

## బాజాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత

మొదటి పేజీ తరువాయి

ఆ సమయంలో ఉగ్రవాదం భారతీయులకు పెద్ద ముప్పు. ప్రజలు సురక్షితంగా లేరని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు తమ సొంత ప్రదేశాల్లో కూడా సురక్షితంగా లేరు. భయంభయంగా బతుకుతున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు" అని ఆయన అన్నారు.అనంతరం మోడీ తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉందని అన్నారు. 'ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి' అనేది తమ ప్రభుత్వ స్పష్టమైన లక్ష్యమన్నారు. తాము ప్రజా ప్రయోజనాల దిశలో మాత్రమే పయణిస్తున్నామన్నారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశాన్ని సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం, భారతీయులు తమ నమ్మకాన్ని అందించారని, ఆ నమ్మకాన్ని పూర్తి చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం, పుకార్లను కూడా ఆయన ప్రస్తావించారు.స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో యువతలో రిస్క్ తీసుకునే స్ఫూర్తి కొరవడిందని, అయితే గత 10 ఏళ్లలో ఇది పూర్తిగా మారిపోయిందని ప్రధాని మోడీ తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలో 1.25 లక్షలకు పైగా నమోదైన స్టార్టప్‌లు ఉన్నాయని, మన యువత దేశం గర్వించేలా చేయాలని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్యం, ఉపాధి కల్పన పథకాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. "మన దేశంలో మరుగుదొడ్లు నిర్మించాలనే ప్రచారం ప్రారంభించబడింది. ఈ పథకం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంలో మాత్రమే కాకుండా ఉపాధిని సృష్టించడం, ఆర్థిక వ్యవస్థను పెంపొందించడంలో సహాయపడింది. ఈ పథకం గౌరవం, భద్రతను అందిస్తుంది." అని తెలిపారు.

## శంషాబాద్ విమానానికి బాంబు బెదిరింపు

**హైదరాబాద్, నవంబర్ 16 :** శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. హైదరాబాద్ నుంచి బ్యాంకాక్ వెళ్లాల్సిన విమానం గేటు వద్దకు రాగానే బాంబు ఉందంటూ ఓ ప్రయాణికుడు అలజడి సృష్టించాడు. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో విమానంలో 136 మంది ప్రయాణికులు ఉన్నారు. విమానాన్ని ఐసోలేషన్ ప్రాంత్రానికి తీసుకెళ్లి తనిఖీలు చేశారు. ఎలాంటి బాంబూ లేదని తేల్చారు. గత కొన్నిరోజులుగా విమానాలకు నకిలీ బాంబు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం నాగ్‌పూర్ విమానానికి కూడా బెదిరింపు వచ్చింది. అయితే అది ఉత్తదేనని నిర్ధారించారు. ఈ నెల 14న ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు రావడం అలజడి సృష్టించింది. గుర్తు తెలియని వ్యక్తి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేశాడు. ముంబై నుంచి అజర్‌బైజాన్‌కు వెళ్తున్న విమానంలో మహమ్మద్ అనే వ్యక్తి బాంబులను తీసుకెళ్తున్నాడని హెచ్చరించాడు. దీంతో సీఐఎస్ఎఫ్, స్థానిక పోలీసులు ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. ఈ నేపథ్యంలో బెదింపులకు పాల్పడే వ్యక్తులపై విమాన ప్రయాణ నిషేధం విధించాలని పౌర విమానయాన శాఖ ఆలోచిస్తున్నది.

## ఓవైసీ బ్రదర్స్ పై ఈసీకి ఫిర్యాదు!

**హైదరాబాద్, నవంబర్ 16 :** ప్రజల మధ్య కల్లోలం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, ఆయన సోదరుడు అక్బరుద్దీన్ ఓవైసీలపై చర్యలు తీసుకోవాలని మహారాష్ట్ర చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్, ముంబై పోలీసు కమిషనర్‌కు శివసేన లేఖ రాసింది. ఇటీవల షోలాపూర్ లో జరిగిన ఓ బహిరంగ సభలో వీరు ఇచ్చిన ప్రసంగాలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని ఆరోపించింది. ఈ మేరకు శివసేన సోషల్ మీడియా ఇంఛార్జ్ రహూల్ కనాల్ పోల్ ప్యానెల్ రాసిన లేఖలో ఓవైసీ సోదరులు తమ ప్రసంగాల ద్వారా రాష్ట్రంలోని వివిధ వర్గాల వారి మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నారు. ఓవైసీ సోదరుల ప్రసంగంలో ప్రజాశాంతికి భంగం కలిగించే ప్రకటనలు ఉన్నాయని తెలిపారు. మతం ప్రాతిపదికన శత్రుత్వం, మతాల మధ్య విభజను సృష్టించడం లాంటివి ఉన్నాయని పేర్కొన్నారు. మత సామరస్యానికి విఘాతం కలిగించడం, సమాజంలో అశాంతి సృష్టించడం లక్ష్యంగా ఓవైసీ సోదరుల ప్రసంగం ఉందని, వారి ప్రసంగంలో నేరపూరిత కంటెంట్ స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. వారి ఉద్వేగభరితమైన ప్రసంగాల వల్ల ప్రజల భద్రతకు తీవ్రమైన ముప్పు ఉందని సంచలన ఆరోపణలు చేశారు. ఓవైసీ సోదరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, ఓవైసీ బ్రదర్స్ ప్రసంగం వీడియో ఆధారంగా సమగ్ర విచారణ జరిపి దర్యాప్తు చేయాలని పోలీసులను కోరారు. చర్యలు తీసుకుంటేనే మరోసారి ఇలాంటివి జరగకుండా ఉంటాయని అధికారులకు తెలిపారు.

## ఎన్నికల వేళ పరస్పర విమర్శలు

**న్యూఢిల్లీ,నవంబర్16 :** మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార వాతావరణం వేడెక్కింది. అధికార, విపక్ష పార్టీల మధ్య పరస్పర ఆరోపణలు, విమర్శలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారంటూ భాజపా, కాంగ్రెస్ నేతలు ఇటీవల ఒకరిపై ఒకరు ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేశారు. ఈ వ్యవహారంపై స్పందించిన ఈసీ.. ఇరు పార్టీల అధ్యక్షులు జేపీ నడ్డా, మల్లికార్జున ఖర్గేలకు వేర్వేరుగా లేఖలు రాసింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన ప్రసంగంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారంటూ ఈసీకి ఇటీవల కమలదళం ఫిర్యాదు చేసింది. మరోవైపు.. కేంద్ర మంత్రి అమిత్ షా కూడా ఇదే తప్పిదానికి పాల్పడ్డారంటూ హస్తం పార్టీ సైతం ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ నేపథ్యంలోనే తమ నేతలపై వచ్చిన ఫిర్యాదులపై ఈ నెల 18వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంట కల్లా అధికారిక వివరణ ఇవ్వాలని ఇరుపార్టీల అధ్యక్షులకు ఎన్నికల సంఘం ఆదేశించింది. సంబంధిత ఫిర్యాదులనూ రెండు పక్షాలకు చేరవేసింది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల సందర్భంగా స్టార్ క్యాంపెయినర్లకు చేసిన సూచనలను ప్రస్తావించింది. జాతీయ పార్టీల స్టార్ క్యాంపెయినర్లు ఇతరులకు ఆదర్శంగా మెలగాలని, సమాజంలో సున్నితమైన కూర్పును పాడుచేయొద్దని లోక్‌సభ ఎన్నికల సమయంలో ఈసీ సూచించింది. తమ మాటలు, ప్రస్తావనల్లో సంయమనం ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రధానంగా అగ్రనేతలపైనే ఉందని పేర్కొంది. ఇదే విషయాన్ని ఎన్నికల సంఘం తాజాగా మరోసారి గుర్తుచేసింది. ఇదిలా ఉండగా.. ఝార్ఖండ్‌లో ఇప్పటికే ఒకదశ ఎన్నికలు ముగిశాయి. ఈ నెల 20న ఝార్ఖండ్ రెండోదశతోపాటు మహారాష్ట్ర అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు.

## ఫోన్‌ట్యాపింగ్ కేసు దర్యాప్తు వేగవంతం

### విచారణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**హైదరాబాద్, నవంబర్ 16 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఏసీపీ ఆయన్ను విచారిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయనకు ఇటీవల పోలీసులు నోటీసులు అందజేశారు. ఇప్పటికే ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను పోలీసులు విచారించారు. ఇప్పటికే అరెస్ట్ అయిన నలుగురి చరవాణులను పోలీసులు విశ్లేషించారు. నిందితుల చరవాణుల్లో కాల్ డేటా ఆధారంగా రాజకీయ నేతలకు నోటీసులు ఇస్తున్నారు. జైపాల్ యాదవ్ స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేయనున్నారు.

## నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు

**హైదరాబాద్, నవంబర్ 16 :** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటి రోజు రెండు పరీక్షలు, రెండో రోజు ఒక పరీక్షలు నిర్వహిస్తారు. 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు.పేపర్-3 పరీక్ష 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో జరిగే గ్రూప్-3 పరీక్షలకు 5.36 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇప్పటికే 80 శాతం మంది విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని టీజీపీఎస్సీ తెలిపింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1,388 గ్రూప్-3 పోస్టుల భర్తీకి డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ విడుదలైంది.రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-3 పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు అప్పగించింది. పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని టీజీపీఎస్సీ కార్యాలయానికి అనుసంధానం చేసి నేరుగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. గ్రూప్-3 అభ్యర్థులను పరీక్ష సమయానికి గంటన్నర ముందుగా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రానికి కనీసం గంట ముందుగా చేరుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే సెంటర్ల గేట్లను మూసివేస్తామని.. నిమిషం ఆలస్యమైనా అనుమతించమని స్పష్టం చేశారు. ఉద్యోగాల తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు మరియు ప్రశ్నపత్రాలను భద్రంగా ఉంచుకోవాలని %u+రాజ% సూచించింది. డూప్లికేట్ హాల్ టిక్కెట్లు జారీ చేయబడవు.


## రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది?

### ట్రిపుల్ ఐటీ ఘటనలపై కేంద్ర మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, నవంబర్ 16 :** ట్రిపుల్ ఐటీ ముట్టడికి వెళ్తున్న ఏబీవీపీ నాయకులు అరెస్ట్‌లను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఖండించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ స్పందిస్తూ.. ఏబీవీపీ నాయకులపై పోలీసుల, బాసర ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ సిబ్బంది దాడి చేయడం దుర్మార్గమన్నారు. ఆత్మహత్య చేసుకున్న బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థినికి న్యాయం చేయమంటే విచక్షణారహితంగా దాడి చేయిస్తారా? అని, బాసర ట్రిపుల్ లో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది? విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా? అని ఆయన ప్రశ్నించారు.అంతేకాకుండా.. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదు? అని, విద్యార్థుల పక్షాన ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు బండి సంజయ్. ట్రిపుల్ ఐటీ విద్యార్థి స్వాతి ప్రియ ఆత్మహత్యకు కారణాలపై సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న స్వాతిప్రియ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని బండి సంజయ్ అన్నారు. అరెస్ట్ చేసిన ఏబీవీపీ నాయకులను తక్షణమే విడుదల చేయాలని, ఇంకా జాప్యం చేయకుండా బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు బండి సంజయ్.

## కోడ్ ఉల్లంఘనలపై ఈడీ కొరడా

### అమిత్ షా, నడ్డా, ఖర్గే, రాహుల్ గాంధీలకు ఈసీ నోటీసులు



**న్యూఢిల్లీ, నవంబర్ 16 :** బీజేపీ, కాంగ్రెస్ పార్టీల స్టార్ క్యాంపెయినర్లు అయిన అమిత్ షా, రాహుల్ గాంధీలు చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని ఎన్నికల సంఘం శనివారం నోటీసులు జారీ చేసింది. ఇద్దరు చేసిన వ్యాఖ్యలు ఎన్నికల కోడ్‌ని ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించింది. బీజేపీ, కాంగ్రెస్ జాతీయాధ్యక్షులు జేపీ నడ్డా, మల్లికార్జున ఖర్గే మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలకు రెండు రోజుల ముందు, సోమవారం లోగా తమ రెస్పాన్స్ తెలియజేయాలని ఆదేశించింది.నవంబర్ 06న ముంబైలో జరిగిన ఒక సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ%ొ% "మహారాష్ట్ర నుంచి అవకాశాలను, పెట్టుబడులను ఇతర రాష్ట్రాలకు దోచిపెట్టారు" అని అన్నారు. రాహుల్ గాంధీ తప్పుడు ఆరోపణలు చేశారని ఈసీకి బీజేపీ ఫిర్యాదు చేసింది. " రాహుల్ గాంధీ తన ప్రకటనతో మహారాష్ట్ర యువతను రెచ్చగొడుతున్నారు. ఇది జాతి ఐక్యత, సమగ్రతకు ప్రమాదకరం. ఆయన ప్రసంగం అబద్ధాలతో నిండి ఉంది. మహారాష్ట్ర గుజరాత్, ఇతర రాష్ట్రాల ప్రజల మధ్య విభేదాలు, శత్రుత్వం సృష్టించేందుకు ప్రయత్నించారు." అని నవంబర్ 11న ఈసీ ఎదుట బీజేపీ కంప్లైంట్ చేసింది. నవంబర్ 12న జార?ండ్ ధన్‌బాద్‌లో అమిత్ షా మాట్లాడుతూ%ొ% కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు విభజన, దురుద్దేశపూరిత ప్రకటనలు చేస్తోందని ఆరోపించారు. " అమిత్ షా తన ప్రసంగంలో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, దేశంలో తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను తొలగించాలని యోచిస్తోందని ఆరోపించారు. " ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నవంబర్ 13న కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు చేసింది.

## లగచర్ల ఘటనలో మహిళలపై అత్యాచారం

**హైదరాబాద్,నవంబర్16 :** సీఎం రేవంత్ రెడ్డి పాలనకు పరాకాష్ట లగచర్ల ఘటన అని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. లగచర్లలో రైతులు దాడులు చేశారన్న నెపంతో పోలీసులు అక్కడి మహిళలపై లైంగిక దాడులకు పాల్పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లు విమర్శించారు. బాధిత మహిళలతో కలిసి శనివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు తమపై పోలీసులు దాడికి పాల్పడ్డారని కమిషన్‌కు వివరించారు. రైతులు దాడులు చేశారనే కారణంతో అర్ధరాత్రి ఇంటిపైకి వచ్చి బూతులు తిట్టారని.. వేధించారని చెబుతూ ఆవేదన వ్యక్తం చేశారు. తమపై దాడి చేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, అత్యాచార కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిషన్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి తన నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ కోసం గిరిజనులపై దురహంకారంతో వ్యవహరిస్తూ వారి భూములు లాక్కుకుంటారని మండిపడ్డారు. సొంత నియోజకవర్గంలో రైతులను మెప్పించడంలో వైఫల్యం చెందిన ముఖ్యమంత్రి... ఈ రాష్ట్ర ప్రజలను ఏ విధంగా మెప్పిస్తాడో చెప్పాలన్నారు. రేవంత్ సీఎం అయితే మాకు లాభం జరుగుతుందని గిరిజనులు అనుకుంటే వారి పొట్టకొడుతున్నాడని విమర్శించారు. ఫార్మా కంపెనీ కారణంగా కాలుష్యంతో జీవితాలు ఆగమవుతాయని లగచర్లలో చిన్న పిల్లలు కూడా చెబుతున్నారని.. ఈ రేవంత్ రెడ్డికి మాత్రం ఎందుకు సోయి లేదో చెప్పాలన్నారు. 'కడుపు కాలి తిరగబడితే వారిపై నాన్ బెయిల్ కేసులు పెట్టడమేంటని అన్నారు. లగచర్లలో నిజానికి ఎస్సీ, ఎస్టీలపైనే దాడి జరిగిందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రైతులు దాడులు చేశారన్న నెపంతో మహిళలపై పోలీసులు అసభ్యకంగా ప్రవర్తించారని మండిపడ్డారు. వెంటనే ఆ పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులతో పాటు అత్యాచార కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రజలకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ న్యాయం చేస్తుందన్న నమ్మకం ఉందని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ మహిళపై చేస్తున్న దమనకాండను రాష్ట్ర ప్రజానీకమంతా గమనిస్తోందన్నారు. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించి న్యాయం చేయాలని కమిషన్‌ను కోరామని ఆయన చెప్పారు. ఎస్సీ, ఎస్టీ మహిళలపై దాడులను నియంత్రించే విషయంలో కమిషన్ కఠినంగా వ్యవహరిస్తుందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చెప్పారు. అత్యాచార ఆరోపణలకు సంబంధించి విచారణ జరుపుతామన్నారు. త్వరలోనే లగచర్లలో కమిషన్ పర్యటిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోమని గట్టిగా చెప్పారు. ఫార్మా కంపెనీ కారణంగా భూములు కోల్పోతున్న గ్రామస్థులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కమిషన్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, అనిల్ జాదవ్, నాయకులు, జాన్సన్ నాయక్, రూప్ సింగ్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలున్నారు.

## లగచర్ల దర్యాప్తు ముమ్మరం

మొదటి పేజీ తరువాయి

స్టేషన్‌కు తరలించారు. వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ కేసులో ఇప్పటికే 17 మందిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి చర్లపల్లి జైలులో ఉన్నారు, మిగతా 16 మందిని పరిగి నుంచి సంగారెడ్డి జైలుకు తరలించారు. మరోవైపు లగచర్ల ఘటనపై వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో డీజీ మహేశ్ భగవత్ వివరాలు సేకరిస్తున్నారు. లగచర్లతో పాటు పరిసర గ్రామాల్లో పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. పరారీలో ఉన్నవారి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. ఇదిలావుంటే వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి జరిగిన క్రమంలో ఆయనకు భద్రతను పెంచారు. కలెక్టర్‌కు అదనంగా ఇద్దరు ఏఆర్ గన్‌మెన్‌లను పోలీస్ శాఖ కేటాయించింది. ఇండస్ట్రియల్‌కారిడార్ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై లగచర్లలో దాడి జరిగిన సంగతి తెలిసిందే. వికారాబాద్ జిల్లా దుద్యాల, లగచర్ల, పోలేపల్లిలోని 1,350 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్‌ఏర్పాటు కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. మొదట ఫార్మా విలేజ్ ఏర్పాటు చేద్దామని అనుకున్నా స్థానికుల నుంచి వ్యతిరేకత రావడంతో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు నిర్ణయించింది. ఇందులో భాగంగానే దుద్యాలలో అధికారులు గ్రామసభ, ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేశారు. తీరా అక్కడికి వెళ్లగానే దాడికి పాల్పడ్డారు.

## ఆర్జీయూకేటీ వద్ద మూడెంచల భద్రత

**బాసర, నవంబర్ 16 :** విద్యార్థిని ఆత్మహత్యపై బాసర ఆర్జీయూకేటీ ముట్టడికి ఏబీవీపీ పిలుపునిచ్చింది. దీంతో విద్యాలయం వద్ద అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రధాన ద్వారం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, ఏబీవీపీ కార్యకర్తలు తరలివస్తుండటంతో బాసర రైల్వే స్టేషన్, అమ్మవారి ఆలయం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. వచ్చినవారిని వచ్చినట్లు అరెస్టు చేసి సమీపంలోని పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు. అమ్మవారి దర్శనానికొచ్చిన భక్తులను కూడా అనుమానంతో అదుపులోకి తీసుకుంటు న్నారు. మీడియా ప్రతినిధులపై కూడా పోలీసులు ఆంక్షలు విధించారు. జర్నలిస్టుల సెల్‌ఫోన్లు తీసుకుని వీడియోలను డిలీట్ చేశారు. ఇక నిజామాబాద్‌లోనూ ఏబీవీపీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. 11న స్వాతిప్రియ ఆత్మహత్య చేసుకున్నది. బలవన్మరణానికి అధికారులు నిర్లక్ష్యమే కారణమని విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపించారు. ఘటనకు బాధ్యులైన వారిని శిక్షించాలంటూ ఏబీవీపీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది.

## మూసీ బాధితులకు బిజెపి అండ

**హైదరాబాద్,నవంబర్16 :** మూసీ బాధితుల పక్షాన పోరాటం చేసే బాధ్యతను భాజపా తీసుకుంటుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం బాధిత ప్రాంతాల్లో వారితో కలిసి నిద్రపోతున్నామని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతమైన అంబర్‌పేట తులసీనగర్‌లో బాధిత కుటుంబాలతో కలిసి రాత్రి బస చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదనలో ఉన్నారని, ఎప్పుడు బుల్డోజర్‌తో ఇల్లు కూలగొడతారో అనే భయంతో ప్రజలున్నారని చెప్పారు. ప్రజలకు భరోసా కల్పించేందుకే భాజపా అనేక బస్తీల్లో రాత్రి బస చేస్తుందన్నారు. మూసీ బాధితుల బాధ్యత తమ పార్టీ తీసుకుంటుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మూసీ సుందరీకరణ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే కుట్ర చేస్తోందని ఆరోపించారు.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 17 నవంబర్ 2024



# విద్యా విధానంలో చురుకైన మార్పులు

**ప్రతి విద్యార్థి అవలీలగా చదివే అక్షరం ఒక ఆయుధం**
**విద్య నేర్చుకో విజయం సాధించు**
**ఈనాటి బాలలకు విద్య రేపు భావి భవిష్యత్తు తరాలకు ఒక ఆయుధం**



బొడుప్పల్, రోమింగ్ న్యూస్: బోడుప్పల్ లోటస్ పబ్లిక్ పాఠశాలలో శనివారం రోజున ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. మరియు వండర్ కిడ్స్ కార్యక్రమం విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉత్తేజపరిచే విధంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని వారి యొక్క మేధో సంపత్తి చూపించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార త్న లయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులను వండర్ కిడ్స్ గా ప్రశంసించారు. తమ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వర్తించడం వల్ల పిల్లలకి పూర్తి అవగాహన కలుగుతూ చదువును ఏ విధంగా సులువుగా నేర్చుకోవాలో ఏ విధంగా చదివితే సులువుగా అర్థమయ్యే పిల్లలు త్వరగా నేర్చుకోగలుగుతారు. ఆ విధంగా విద్యను బోధించాలి. అంటూ ప్రతి ఒక్క విద్యార్థి చదువులో చురుగ్గా ఉంటూ కొత్త కొత్త విషయాలను తెలుసుకోవాలని ఆలోచనలో ఉంటారు అని వివరించారు. అలాగే విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పిల్లలకు చదవడానికి రాయడానికి చాలా సులువుగా అర్థమయ్యే పద్ధతిలో విద్యను అభ్యసించే చేస్తున్నారు అంటూ తమ యొక్క భావాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు చురుగ్గా పాల్గొనడం చూసి తల్లిదండ్రులు చాలా సంతోషపడ్డారు. ఈ సందర్భంగా తల్లితండ్రులు విద్యాతులను పలు ప్రశ్నలు అడగగా చురగ్గ సమాధానాలిచ్చారు అలాగే ప్రతి విద్యార్థి ఏ కార్యక్రమంలోనైనా చురుగ్గా పాల్గొనేలా చేస్తున్నారు అని వ్యక్తం చేశారు. వైస్ ప్రిన్సిపల్ నాగలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకి చిన్న వయసులోనే సులువు పద్ధతిలో విద్యను నేర్పించడం వల్ల ముందు ముందు ఎంత కఠినమైన పదం అయినా సులువుగా అర్థం చేసుకోగలుగుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులుతల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపండి





**ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**
**ఒక్కసారి ఆశీర్వదించండి ఆరు సంవత్సరాలు మీలో ఒకడిగా ఉంటా**
**సేవే మార్గంగా మీ ముందుకు వస్తున్నా ఆశీర్వదిచండి**



జగిత్యాల (వెల్గటూర్), నవంబర్ 16 (రోమింగ్ న్యూస్): పట్టభద్రుల ఓటర్ అవగాహన సదస్సు కార్యక్రమం లో పాల్గొని వారికీ ఓటు ప్రాముఖ్యతను తెలిపి మద్దతు కోరి వారి సమస్యలను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే 317 జివో పై పోరాటం, కేంద్రీయ మోడల్ స్కూల్ పాఠశాల, మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల జీతాలను సొసైటి ద్వారా కాకుండా ట్రెజరీ ద్వారా కృషి చేయాలనీ కోరారు . కొత్తగా ఉద్యోగంలో జాయినింగ్ వాళ్ళ పదవీకాలం సంవత్సరం కాకుండా ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసేవిధంగా చేయాలని కోరారు. జీతాలు ట్రెజరీ నుండి వచ్చేలా చూడాలని కోరారు. బీ.సీ వెల్ఫేర్ , మోడల్ స్కూల్ ఉద్యోగులను సొసైటీ ఉద్యోగుల కాకుండా గవర్నమెంట్ ఉద్యోగుల చూడాలని కోరారు. హెల్త్ కార్డ్స్, ఇన్సూరెన్స్ లో మాకు కూడా వర్తింప చేయాలని కోరారు. ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు నేను ఎమ్మెల్సీ ఎన్నికైన వెంటనే ప్రభుత్వంతో కొట్లాడి హెల్త్ కార్డు, బీమా సదుపాయం కల్పిస్తానని వారికి హామీ ఇచ్చారు, ఎందుకంటే ఈరోజు లేబర్ కు బీమా కలదు, రైతుకు భీమా కలదు, మనం ప్రభుత్వంలో ఒక భాగం కాబట్టి కచ్చితంగా మనకు భీమా అవసరం, కాబట్టి మీకు బీమా వచ్చేదాకా కొట్లాడుతా అవసరమైతే ధర్నాకు వెనకాడను మీరందరు నాకు మద్దతు తెలపాలని కోరారు. వారందరూ మా సమస్యల మీద కొట్లాడుతాను అని మాకు హామీ ఇచ్చారు కాబట్టి తప్పకుండా మద్దతు తెలుపుతామని ఎమ్మెల్సీ అభ్యర్థికి యాదగిరి శేఖర్ రావుకు సంపూర్ణ మద్దతు తెలిపారు. తర్వాత ప్రభుత్వ కేజీబీ స్కూల్లో గేస్ట్ ఫ్యాకల్టీ ఇచ్చినట్టుగా 12 నెలల శాలరీలు ఇవ్వాలని వారి యొక్క సమస్యలను పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా గెస్ట్ టీచర్లకు నేను ఎమ్మెల్సీగా ఎన్నికైన వెంటనే అవసరమైతే ట్యాంక్ బండ్ దగ్గర ధర్నాకు దిగుతా నాకు ధర్నాలు కొత్త కాదు నాకు తెలంగాణ ఉద్యమం నుంచి అలవాటే అని తెలిపారు, వారు ఇచ్చిన హామీకి గెస్ట్ ఉపాధ్యాయులు అందరూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ట్రస్మా కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చునూరి సురేందర్ వెల్గటూర్, ఎండపెల్లి, మండలం లోని అక్షర పాఠశాల, తెలంగాణ మోడల్ పాఠశాల, విజ్ఞాన్ కిడ్స్ పాఠశాల, మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,శ్రీ చైతన్య మోడల్ స్కూల్,సాయి మణికంఠ మోడరన్ పాఠశాల,ప్రయివేట్ పాఠశాల యజమానులు ఉపాధ్యాయులు ఆశీరెడ్డి,అనంతరెడ్డి హరిత,నందయ్య కృష్ణప్రసాద్, దొరిశెట్టి మల్లేశం ,బిదారి సతీష్ ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# స్కాలర్షిప్ ఫీజు బకాయిలు విడుదల చెయ్యాలి

**చేయాలని RDO ఆఫీస్‌కి తాళం వేసిన విద్యార్థులు**
**వేలాది మంది విద్యార్థులతో గద్దరిల్లిన RDO ఆఫీస్**
**పోలీసులకు విద్యార్థులకు తోపులాట**
**రణరంగంగా మారిన RDO ఆఫీస్**
**పల్లగొర్ల మోదీరాందేవ్**







భువనగిరి, రోమింగ్ న్యూస్: భువనగిరి %=ఖూ% ఆఫీస్ %ూజ,ూ, దీజ,జుదీజ%, మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సినటువంటి ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ ₹7,500 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఆర్ కృష్ణన్న పిలుపుమేరకు బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్, గిరిజన విద్యార్థి సంఘం నాయకుడు నుణావత్ అరుణ్, ఎడ్ల మహాలింగం యాదవ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి ఆర్.డీ.ఓ కార్యాలయాన్ని ముట్టడించి ఆఫీస్ కు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. వేలాది మంది విద్యార్థులు రాలిగా వచ్చి గేట్లు దూసుకొని %=ఖూ% ఆఫీస్ ముట్టడించారు పోలీసులకు విద్యార్థులకు తోపులాటతో %ణ=ూ% ఆఫీస్ రణరంగంగా మారింది గిరిజన విద్యార్థి బీసీ విద్యార్థి సంఘం నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు అనంతరం ఆర్డిఓ ఆఫీస్ లో వినతిపత్రం ఇచ్చారు వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు 7500 కోట్లను వెంటనే విడుదల చేయాలి చదువుకునే ప్రతి విద్యార్థికి 20వేల స్కాలర్షిప్ ఇవ్వాలని కాలేజీ ఫీజులను ప్రభుత్వమే పూర్తిగా భరించాలి జీవో నెంబర్ 29 ను రద్దు చేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 ల ఉద్యోగాలను భర్తీ చేయాలి స్కైవర్లు ఫ్లైఓవర్లు కట్టడానికి ఎంఎల్ఏ ఆఫీసులు కట్టడానికి మంత్రులకు కార్లు కోనడని డబ్బులు ఉంటాయి గాని విద్యార్థులకు స్కాలర్షిప్లు డబ్బులు ఇవ్వడానికి ఉండవా మూసిల మురికి తీయడానికి ₹ లక్ష50 వేల కోట్లు ఉంటాయి భవిష్యత్తు సంపద కలిగినటువంటి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు ఉండవా మిషన్ భగీరథ మిషన్ కాకతీయ లక్షల కోట్ల బడ్జెట్ పెడతారు ఎందుకంటే అవిటి మీద కమిషన్లు వస్తాయి విద్యార్థుల మీద కమిషన్లు రావు 100 రోజులలో విద్యార్థుల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం యువతలకు స్కూటీలు ఇస్తామని నిండా ముంచింది ఈ ప్రభుత్వం వైయస్సార్ ముఖ్యమంత్రి హయాం 2008లో ఆర్ కృష్ణన్న అమర నిరాహార దీక్ష చేసి పేద విద్యార్థులకు పూర్తి ఫీజులు ప్రభుత్వమే భరించే విధంగా రియంబర్స్మెంట్ పెట్టిస్తే ఈ ప్రభుత్వం తుంగలోకి దక్కింది వెంటనే 2008 జీవో ప్రకారం ప్రభుత్వమే పూర్తిఫీజులను భరించాలి ఇంటర్ చదివే విద్యార్థులకు రియంబర్స్మెంట్ 1800 నుంచి 15 వేలకు పెంచాలి దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి విదేశీ విద్య స్కాలర్షిప్ ఇవ్వాలి హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 1100 నుండి 3,000 కు పెంచాలి, స్కాలర్షిప్లు 5000 నుంచి 20 వేలకు పెంచాలి గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలి అదనంగా నియోజకవర్గానికి రెండు గురుకుల ఏర్పాటు చేయాలి, కాలేజ్ హాస్టల్స్ జిల్లా కేంద్రాలతోపాటు హైదరాబాద్లో కలిపి మరో 400 హాస్టల్స్ మంజూరు చేయాలి ఐఐటి ఐఐఎం కోర్సులు చదివే వారికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం అమలు చేయాలి పోటీ పరీక్షల కోసం జిల్లాకు మూడు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి లేని యెడల ప్రభుత్వాన్ని అటుడికించి ధర్నాలు రాస్తారోకోలు బందులు చేసి బస్సులు దానం చేస్తాం అని హెచ్చరించారు ఈ సమావేశంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నుణావత్ అరుణ్ నాయక్, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్,ఎడ్ల మహలింగం, పసుల శివ,%వీణ%ఆమన్,శివమణి, భూక్య బాలాజీ నాయక్, రామ్ చరణ్,చందు,మనీషా, సాయికుమార్,విజయేందర్, శ్రీకర్,నవీన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ప్రాజెక్ట్ కాలనీలో పాత్రికేయులకు సన్మానం. దళిత కార్మిక సంఘాల నాయకులు



శ్రీశైలం, నవంబర్ 16 ( రోమింగ్ న్యూస్ ) : ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు. జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా శ్రీశైలం ప్రాజెక్ట్ సుండి పెంట కాలనీలో ఘనంగా పత్రికా దినోత్సవం వేడుకలు జరిగాయి. స్థానిక జూనియర్ కళాశాలలో పాత్రికేయ దినోత్సవ సందర్భంగా సమావేశం నిర్వహించారు. సమావేశమునకు %ుఖజ×%.. వై ఆశీర్వాదం అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి లక్ష్మయ్య, జూనియర్ కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపాల్ సూర్యనారాయణ, జల వనరుల శాఖ అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ ఎం డేవిడ్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు. పాత్రికేయ దినోత్సవం సందర్భంగా సీనియర్ పాత్రికేయులు బి అచ్చయ్య, వార్త విలేఖరి, జెడ్డా వెంకట్ ఈనాడు విలేఖరి, వి శ్రీనివాసులు మహా న్యూస్ విలేఖరి, ఎస్.కె భాష ఆంధ్రప్రభ విలేకరి, పి ప్రసాద్ ఈనాడు విలేఖరి, ఆర్ విజయ్ సూర్యా విలేఖరి, లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలురు వక్తలు మాట్లాడుతూ పాత్రికేయ దినోత్సవం గురించి సమాజంలో పాత్రికేయులు అందిస్తున్న సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజీ యెన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ అబూబకర్, అధ్యాపకులు జి ప్రకాష్ రావు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్

GENERAL

ప్రతి అక్షరం - ప్రజల కోసం

రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

ఆదివారం 17 నవంబర్ 2024








## ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌కే పరిమితమైంది

**పదకొండు నెలల్లో మెరుగైన పాలన**

**కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు**

**విద్యావిధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు**

**తెలంగాణ పీసీసీచీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్**

**హైదరాబాద్, నవంబర్ 16 :** గత పదేళ్లపాలన కంటే పదకొండు నెలల్లో మెరుగైన పాలన అందించామని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా నేతలతో మహేశ్ కుమార్ గౌడ్ సమావేశం అయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య పాత్ర పోశించిందని అభిప్రాయపడ్డారు. పోరాటాలకు, చైతన్యానికి వరంగల్ మారు పేరు అని కొనియాడారు. ఈనెల 19న వరంగల్ లో నిర్వహించబోయే మహిళా సదస్సులో లక్షమంది మహిళలు పాల్గొంటారని అన్నారు. ఈ సదస్సులో 11 నెలల ప్రజాపాలనను సీఎం వివరిస్తారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు అనుకున్నారని కానీ కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో భూముల దోపిడీ అంతా ఇంతా కాదని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యా విధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్లను తీసుకువచ్చామని చెప్పారు. దేశానికి ఆదర్శంగా ఉండేలా వైద్య రంగంలో మార్పులు తీసుకువస్తున్నామని అన్నారు. ప్రతిపక్షాలు బలంగా ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటుందని కానీ బీఆర్ఎస్ ఫామ్ హౌస్ కే పరిమితమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతిపక్షం కూడా లేకుండా పోయిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీనే ఉండదని స్పష్టం చేశారు. బీజేపీ కులమతాల పేరుతో రాజకీయాలు చేస్తూ ఉనికి కోసం ప్రయత్నిస్తోందని చెప్పారు. తొమ్మిది నెలల్లోనే 48వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. పదేళలో బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాల కంటే తమ ప్రభుత్వం తొమ్మిది నెలలో ఇచ్చిన ఉద్యోగాలే ఎక్కువ అని అన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ యాభైవేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని ఆరోపించారు. ఆ లెక్కన తాము ఒకే ఏడాది అన్ని ఉద్యోగాలు ఇవ్వగలిగామని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయిందన్నారు.

## మురికి నుంచి ప్రజలు విముక్తి పొందాలి

**మూసీ ప్రక్షాళనకు సహకరించండి**

**భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**




హైదరాబాద్,నవంబర్ 16 : మూసీ పునరుజ్జీవాన్ని అడ్డుకునేందుకే బీజేపీ బస్తీ నిద్రకు పలుపునిచ్చిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మూసీ వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. అక్కడి ప్రజలతో కలిసి నిద్రించి, వారితో భోజనం చేసి యోగక్షేమాలు తెలుసు కుని వస్తే తప్పు లేదని.. కానీ ప్రభుత్వం కార్యక్రమాలను అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకోవద్దన్నారు. ప్రధాని మోదీ సబర్మతి, గంగా రివర్ ఫ్రంట్ ప్రక్షాళన చేసినప్పుడు మీరు ఎలాగైతే సహకరించారో.. ఈరోజు మూసీ ప్రక్షాళనకు కూడా సహకరించాలని కోరారు. దక్షిణ భారతదేశాన్ని కూడా గుజరాత్ మోడల్ లాగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మురికి నుంచి ప్రజలు విముక్తి పొందాలన్నారు. మూసీపై బీఆర్ఎస్, బీజేపీ దోస్తీ నడుస్తోందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. 'కిషన్ రెడ్డి .. మా ఛాలెంజ్ ఒక నైట్ కాదు మూడు నెలలు. మూసీ అనేక వర్గాల సమస్య.. దశాబ్దాల నుంచి మూసీ కాలుష్యం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించాలి. దీనిపై బీజేపీ రాజకీయం చేయొద్దు. మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్ల ను కేటాయిస్తున్నం. సబర్మతి కోసం మీ ప్రభుత్వం వేలాది మందిని ఖాళీ చేయించలేదా? ఢిల్లీలో ప్రధాని మోదీ ఇంటి ముందు కిషన్ రెడ్డి పడుకొని మూసీ ప్రక్షాళనకు నిధులు తీసుకురావాలని సూచించారు.

# కుల, మతాలకు అతీతంగా బీఆర్ఎస్ పాలన



- బీఆర్ఎస్‌కు లక్షలాది మంది కార్యకర్తలు
- కుల, మతాలకు అతీతంగా బీఆర్ఎస్ పాలన
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 16 : మాజీ సీఎం కేసీఆర్ అంటే ఓ వ్యక్తి కాదని.. ఆయన దేశానికి ఒక దిక్సూలా మారి రాష్ట్రం సాధించిన విషయం అందరికీ తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీకి పల్లెల్లో, పట్టణాల్లో లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారని కేటీఆర్ తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. మీ అందరికీ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు తెలుసు. ఏ జరుగుతోందో మీకు తెలుసు. మీకు ఒక్క విషయం ప్రత్యేకంగా గుర్తు చేస్తున్నాను. రాష్ట్ర ఏర్పడిన సమయంలో హైదరాబాద్‌లో ముఖ్యంగా రాజేంద్ర నగర్‌తో పాటు పలు నియోజకవర్గాల్లో అనుమానాలు ఉండేది. హైదరాబాద్‌కు పెట్టుబడులు రావు.. ఉన్న పెట్టుబడులు తరలిపోతాయి.. అభివృద్ధి కుంటుపడతది.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటది. హిందూ ముస్లింల మధ్య గొడవలు జరుగుతాయని ప్రచారాలు జరుగుతుండేవి. కానీ కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి మన కులంగా, సంక్షేమమే మన మతంగా అందర్నీ కలుపుకొని పోయి సమపాలల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించారు. ఆ విధంగా పదేండ్లు నాటి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని పరిపాలించారు. దీంతో అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు పార్టీని వదిలిపెట్టిపోయినా.. పదవుల కోసం పోయినా మేం మాత్రం మీతో ఉంటామని పార్టీని వదిలిపెట్టకుండా ఉన్న గులాబీ సైనికులకు శిరసు వంచి నమస్కరిస్తున్నాను. కష్టాలు అందరికి వస్తాయి. గెలుపోటములు కొత్తకాదు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఆయన వెంట పిడికెడు మంది ఉండే. ఇవాళ లక్షలాది కార్యకర్తలు ఉన్నారు. పల్లె పట్టణాల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తరించింది. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు. కొందరు పిచ్చి కలలు కంటున్నారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఫినిష్ చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నారు. నీలాగా ఈ 24 ఏండ్లలో చాలా మంది ప్రగ్భలాలు పలికారు.. పిచ్చి ప్రేలాపనలు చేశారు. కేసీఆర్‌ను ఫినిష్ చేస్తా అన్నవారే ఫినిష్ అయ్యారు. చరిత్రలోకి తొంగి చూడాలని రేవంత్‌ను కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కేసీఆర్ నడుం బిగించకపోతే ఇవాళ సీఎంగా రేవంత్ ఉంటుండేనా అని ఆలోచించాలి. అధికారం, పదవులు తాత్కాలికం. కానీ ప్రజల గుండెల్లో స్థానం శాశ్వతంగా ఉంటుంది. అది కేసీఆర్‌కు మాత్రమే సొంతమనే మాట విజ్ఞప్తి చేస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

## అబద్ధపు హామీ నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచుతున్న రేవంత్

**జాగో తెలంగాణ అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్**

**హైదరాబాద్, నవంబర్ 16 :** అబద్ధపు హామీలు నమ్మి ఓట్లేస్తే రైతులను నట్టేట సీఎం రేవంత్‌రెడ్డి ముంచుతున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. సన్నాలకు 500 బోనస్ ఇస్తామని చెప్పి అనేక కొర్రీల పేరుతో డుమ్మా కొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. 420హామీల కాంగ్రెస్ పాలనో రైతుభరోసా రూ.15 వేలు రాలేదని, 2 లక్షల రుణమాఫీ కాలేదని, 24 గంటల ఉచిత కరెంటు మాయమైందని విమర్శించారు. పంటల కొనుగోళ్లు చెయ్యలేదని, ధాన్యం క్వింటాలుకు బోనస్ ఇయ్యలేదన్నారు. జాగో తెలంగాణ అంటూ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'శేలు దప్పినోడు శేను వెడ్తె వడగండ్ల వానొచ్చి పోయిందని. 420 హామీల కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా రూ.15 వేలు రాకపాయె. రుణమాఫీ రూ.2 లక్షలు కాకపాయె. 24 గంటల ఉచిత కరంటు మాయమాయె. పంటల కొనుగోళ్లు చెయ్యకపాయె. వరి ధాన్యం క్వింటాలుకు బోనస్ రూ.500 ఇయ్యకపాయె. అబద్ధపు హామీలు నమ్మి ఓట్లేస్తే భస్మాసుర హస్తం కాటేస్తుంది.. జాగో తెలంగాణ' అంటూ ట్వీట్ చేశారు.

## మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో

**తుమ్మితే ఊడిముక్కు సీఎం రేవంత్ పదవి**

**హైదరాబాద్, నవంబర్ 16 :** మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో అనే విధంగా ఉన్నది కాంగ్రెస్ నేతల తీరు అని కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీ ఉండాలంటే ఢిల్లీకి మూటలు పంపాలి.. అందుకే మూసీలో డబ్బులు లూటీ చేసి, బ్యాగులు ఢిల్లీకి పంపుతున్నాడని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటింది. ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదు. రాహుల్ గాంధీకి డబ్బులు కావాలి. ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు. వాళ్లకు డబ్బులు పంచాల్సిందే. అందుకే మూటలు పంపే పనిలో ఉన్నారని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో పదేళ్లలో భారీగా భూముల ధరలు పెరిగాయి. అప్పుడు మేము పారదర్శకంగా భూముల వేలం వేస్తే ఒక ఎకరాకు వందకోట్లు పోయింది. అప్పుడు కూడా అందులో స్కాం ఉందని రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశాడు. ఓఆర్ఆర్ లీజును ఒక సంస్థకు రూ. 7 వేల కోట్లకు ఇస్తే లక్ష కోట్లు వచ్చేదాన్ని రూ. 7 వేల కోట్లే ఇచ్చారన్నాడు. మరీ ఇప్పుడు మున్సిపల్ మినిస్టర్ నువ్వే కదా? ఆ టెండర్ రద్దు చేసి రూ. లక్ష కోట్లు తీసుకురా. నేను కోకాపేట భూముల్లో అవినీతి చేశానని అన్నావ్. విచారణ జరుపు. తప్పు చేస్తే శిక్ష వేయ్ అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

## కిషన్ రెడ్డి తెలంగాణ బిడ్డేనా?

**డిఎన్ఎ పరీక్ష చేయించుకుంటే మంచిది**

**మంత్రి పొన్నం ప్రభాక్ సంచలన వ్యాఖ్యలు**



**వరంగల్, నవంబర్ 16 :** కిషన్ రెడ్డి తెలంగాన బిడ్డేనా? ... డిఎన్ఎ పరీక్ష చేయించుకుంటే మంచిది అంటూ మంత్రి పొన్నం ప్రభాక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వరంగల్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. కిషన్ రెడ్డి నువ్వు తెలంగాణ బిడ్డవేనా.. ఒకసారి డీఎన్ఏ పరీక్ష చేసుకో అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కిషన్ రెడ్డి పిలుపునిచ్చిన ఒక రోజు మూసీ నిద్ర కార్యక్రమంపైన మంత్రి పొన్నం ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ డైరెక్షన్ మేరకే కిషన్ రెడ్డి మూసీ నిద్ర చేస్తున్నారని.. మూసీ నిద్ర కాదు ముందు మీ మొద్దు నిద్ర వీడండని ఎద్దేవా చేశారు. మూసీ కాలువ వాసన చూసిన తర్వాతైనా దైవ సాక్షిగా వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకొచ్చే శక్తి నీకు లేదని కిషన్ రెడ్డిని విమర్శించారు. కలెక్టర్?ను కొట్టిన వారిని సమర్థించిన నువ్వు కేంద్ర మంత్రిగా అర్హుడివా అంటూ నిలదీశారు. ఒక ఐఏఎస్ అధికారిపై దాడి జరిగితే కేంద్రమంత్రిగా ఖండించక పోగా సమర్థించడం బాధాకరమని అన్నారు. అధికారులను కొట్టినోన్ని.. కొట్టిచ్చినొన్ని వదిలే ప్రసక్తే లేదని స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు పొన్నం. హైడ్రా, మూసీ, అధికారులపై దాడి ఘటనపై అసలు బీజేపీ స్టాండ్ ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీగా నువ్వేం చేశావ్.. నేనేం చేశానో దమ్ముంటే బహిరంగ చర్చకు రా అని కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు.

## ఏపీ సీఎం ఇంట విషాదం

**అనారోగ్యంతో కన్నుమూసిన చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తి**

**హుటాహుటిన ఢిల్లీ నుంచి వచ్చిన చంద్రబాబు**




**అమరావతి, నవంబర్ 16:** ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇంట విషాదం నెలకొంది. చంద్రబాబు సోదరుడు, టీడీపీ మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఇవాళ (శనివారం) ఉదయం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో ఆయన మృతదేహాన్ని స్వగ్రామానికి తరలిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు నాయుడు తన సోదరుడి మరణవార్త తెలియగానే పర్యటనను రద్దు చేసుకుని స్వగ్రామానికి బయలుదేరారు. ఆదివారం ఉదయం స్వగ్రామం నారావారిపల్లెలోనే రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కాగా రామ్మూర్తి నాయుడు గతంలో 1994 నుంచి 1999 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆయన చంద్రగిరి నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత జరిగిన 1999 అసెంబ్లీ ఎన్నికల్లో గల్లా అరుణ కుమారి చేతిలో ఓటమిపాలవడంతో రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అయితే ఆయన మొదటి నుంచి తిరుపతిలో ఎక్కువగా ఉండటంతో పార్టీలో పెద్దగా పాపులర్ కాలేకపోయారు. కాగా నారా రామ్మూర్తి నాయుడు కుమారుడే సినిమా నటుడు నారా రోహిత్. నారా రోహిత్ ఇప్పటికే హీరోగా పలు సినిమాల్లో నటించాడు. రామ్మూర్తి నాయుడు మరణవార్తతో స్థానిక టీడీపీ శ్రేణుల్లో విచారం నెలకొన్నది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 17 నవంబర్ 2024



# ఢిల్లీ కాలుష్యంపై కొండంత నిర్లక్ష్యం



ఏటేటా ఢిల్లీ వాయుకాలుష్యంపై ఆందోళనలు, చర్చలు తప్ప పరిష్కారాలు మాత్రం చేయడం లేదు. ఎవరు దీనికికారణం. ఎవరు దీనిని నిరోధించాలన్న చర్చచేయడం లేదు. దేశరాజధాని పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా కేంద్రం కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. శాశ్వత చర్యలకు దిగడం లేదు. పదేళ్లుగా బిజెపి అధికారంలో ఉన్నా పెద్దగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. పెరుగుతున్న జనాభా,పట్టణీకరణ, ఉపాధి కోసం ఢిల్లీపై పడడం వంటి అనేక అంశాలు కూడా కారణం అవుతున్నాయి. ఢిల్లీలో వాయు కాలుష్యానికి మూలాలు బయట ఉన్నాయని నగర ప్రభుత్వం చెబుతోంది. ఆ బయటి మూలాలు ఏంటంటే పంట వ్యర్థాలను తగులబెట్టడం అన్నది తేల్చారు. ఏటా చలికాలం రాగానే ఢిల్లీ ప్రజలువాయుకాలుష్యం ప్రకటనలతో కలత చెందుతుంటారు. నగరంలో వాయు కాలుష్యం అత్యధిక స్థాయికి చేరే సమయమిదేనని తేలింది. ఈ భయంకర పరిస్థితులకు కారణం ఏమిటి,కారకులు కారకులు ఎవరు అన్నది సకాలంలో గుర్తించి సమస్యను పరిష్కరించుకోవచ్చు. కానీ దీనిని నివారించే బదులు రాజకీయ నాయకులు పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్లనే కాలుష్యం వస్తుందన్న భావనలను ప్రచారం చేస్తున్నారు. ప్రతియేటా ఢిల్లీ కాలుష్యం గురించి చర్చించడం..దీపావళి ముందు పటాసులను కాల్చకుండా అడ్డు కోవడం.. పంట వ్యర్థాలను తగుటబెట్టవద్దని కొన్ని సూచనలు చేయడంతో సరిపెట్టడంతో ఢిల్లీ కాలుష్యాన్ని అరికట్టలేక పోతున్నాం. మనచేతుల్లో ఉన్న పనిని కూడా చేయలేక పోతున్నాం. కారణం కేవలం చేతకానితనం తప్ప మరోటి కాదు. గత కొద్ది సంవత్సరాలుగా ఈ వాయు కాలుష్య సమస్యను రూపుమాపే కార్యాచరణ సాగడం లేదు. దేశరాజధాని న్యూఢిల్లీ పరిస్థితే ఇలా ఉంటే ఇక మిగతా పట్టణాల సంగతి వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇది ప్రభుత్వాల నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యగా చూడాలి. వాయు కాలుష్యానికి వాస్తవ కారణాలు ఏమిటో గుర్తించి వాటిని నివారించేందుకు చేపట్టవలసిన చర్యలను ఆచరించడం లేదు. గత నాలుగైదేళ్లుగా అక్టోబర్,నవంబర్ మాసాల వార్తలను పరిశీలిస్తే ఇది అర్థం కాగలదు. వివిధ విభాగాల అధికారులు తప్పు తమది కాదని, ఇతరులదని తప్పించుకో జూస్తున్నారు. ఇలా చేస్తే తమపైకి నిదం రాకుండా చూసుకుంటున్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో కాలయాపన అన్నది ఏటా జరిగే తంతుగా మారింది. ఢిల్లీలో కాలుష్య నివారణకు సరైన పరిష్కారాలను అన్వేషించాలని రెండేళ్లక్రితమే ఆనాటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ సూచించారు. ఢిల్లీ, ఇతర ఉత్తర భారత రాష్ట్రాల్లో రైతులు పంటల వ్యర్థాలను పొలాల్లోనే తగులబెట్టడం వల్ల వాయు కాలుష్యం పెరిగిపోతోందని, దీన్ని నివారించాలంటే పంట వ్యర్థాల కాల్చివేతపై పూర్తి నిషేధం విధించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. ఢిల్లీలో కాలుష్య నివారణకు పంటల వ్యర్థాల కాల్చివేతపై నిషేదం అత్యంత ప్రధానమైందని పలువురు పర్యావరణవేత్తలు కూడా పునరుద్ఘాటించారు. ఒక్క పంట వ్యర్థాలను కాల్చకుండా చూడడ మొక్కటే సమస్యకు పరిష్కారం కాదు. కాలుష్య నివారణకు వాస్తవ పరిష్కారాలను అన్వేషించాల్సి ఉంది. ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రభుత్వాలు శాస్త్రీయంగా,చిత్తశుద్ధితో ఆలోచిం చడం లేదు. 'ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది' గతంలోనూ అప్పటి సిజెఐ జస్టిస్ యుయు లలిత్, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. నిజానికి కాలుష్యానికి కారకంగా ఉన్న సంస్థలూ వ్యవస్థలూ ఏవో మనకు స్పష్టంగా తెలుసు. ఏ రంగం ఎంతమేరకు ఈ వాయు కాలుష్యానికి కారణమవుతున్నదో కచ్చితమైన లెక్కలు ఉన్నాయి. అయితే ఈ రంగాలూ వాటి లెక్కలూ ఒక అధ్యయనానికీ, మరో అధ్యయనానికీ మారిపోతుంటాయి. ఏటేటా ఇదే తీరుగా ఉంది. నిజానికి ఒక్క పంటల కాల్చివేత వల్లనే

ఇంతగా కాలుష్యం వస్తుందని అనుకుంటే పొరపాటు. వాహన కాలుష్యం, ఫ్యాక్టరీలు, డీజిల్ జెనరేటర్లు, విద్యుత్కేంద్రాలు, గృహాలలో వంట కార్యకలాపాలు, రోడ్లపై దుమ్మూ ధూళీ, భవన నిర్మాణం జరుగుతున్న ప్రదేశాలు మొదలైనవి కూడా వాయు కాలుష్యానికి కారణం అవుతున్నాయి. వీటిపై ఎవరు కూడా గట్టిగా మాట్లాడడం లేదు. దుమ్మూ ధూళి కాలుష్య కారకం కాదుకానీ విషపూరిత మైనది. ఎందుకంటే కంబస్టన్ ఉద్గారాలతో అది మిళితమవుతుంది. ఏటా ఉద్గారాలను నివారించేందుకు చేపట్టిన చర్యలేమిటిని ప్రశ్నించుకుంటే సున్నా.. వాతావరణం ప్రతికూలంగా ఉన్నప్పుడు కాలుష్యం స్థాయి పెరుగుతుంది. గాలి విషపూరితమవుతుంది. అలాగే నగరం నుంచి తరలించిన పరిశ్రమల సంఖ్య తక్కువేమీ కాదు. అయితే అవి ఇప్పటికీ బొగ్గు తదితర ఇంధనాలతో నడుస్తున్నందున వాటి కాలుష్యం కూడా బాగానే వస్తోంది. ఢిల్లీ శివారు ప్రాంతాలలో ఉన్న ఇలాంటి పరిశ్రమలు నగరంలో వాయు కాలుష్యానికి మరింతగా కారణమవుతున్నాయి. ఎండుగడ్డిని బొగ్గుకు బదులుగా ఇంధనంగా వినియోగించుకునే సుదూర ప్రదేశాల లోని పరిశ్రమలకు రవాణా చేసే వసతులు కూడా రైతులకు లేవు. ఎండుగడ్డిని విలువైనదిగా రైతులు పరిగణిచేందుకు చేయవలసింది చాలా ఉన్నది. అందుకు ఏడాది పొడుగునా నిర్ణయాత్మక చర్యలు ఎన్నో చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కాలుష్యంపై అనవసర, అర్థరహిత చర్చలు పక్కన పెట్టి సమస్య పరిష్కారానికి చేపట్టవలసిన పటిష్ఠ చర్యలపై సంబంధిత అధికారులూ ప్రభుత్వ విభాగాలూ ప్రైవేట్ పరిశ్రమల వారూ దృష్టిని కేంద్రీకరిస్తే తప్ప ఇది తప్పించుకోలేని సమస్య. ఏటా ఇలాంటి వాదనలు రావడం, తరవాత మర్చి పోవడమూ జరుగుతుంది. దీనికి శాశ్వత, ఖచ్చితమైన పరిష్కారం దక్కాలంటే కఠిన నిర్ణయాలు అవసరం

## మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

### ఐదుగురు విద్యార్థులను సస్పెండ్ చేసిన ప్రిన్సిపల్



నల్లగొండ,నవంబర్ 16 : నల్గొండ జిల్లా మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం రేపింది. జూనియర్లను ర్యాగింగ్ చేసిన ఐదుగురు విద్యార్థులను కాలేజ్ ప్రిన్సిపల్ సస్పెండ్ చేశారు. కాగా, మెడికల్ కాలేజీలో చదువుతోన్న అభినవ్, మనీదీప్, బాలరాజ్, శరత్, నరేష్ తమను ర్యాగింగ్ చేస్తున్నారని కొందరు విద్యార్థులు ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. బాధిత విద్యార్థుల కంప్లైంట్ మేరకు ర్యాగింగ్ ఘటనపై ప్రిన్సిపాల్ విచారణ జరిపారు. అభినవ్, మనీదీప్, బాలరాజ్, శరత్, నరేష్ జూనియర్లపై ర్యాగింగ్?కు పాల్పడ్డట్లు తేలడంతో ఐదుగురిని ప్రిన్సిపల్ కాలేజీ నుండి సస్పెండ్ చేశారు. ర్యాగింగ్ కారణంగా ఐదుగురు విద్యార్థులపై సస్పెండ్ వేటు పడటంతో నల్లగొండ మెడికల్ కాలేజీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బంగ్లాదేశ్‌పై ఆంక్షలు విధించాలి

### ట్రంప్‌ని కోరనున్న భారత అమెరికన్లు

న్యూఢిల్లీ, నవంబర్ 16 : హిందువులతో పాటు మైనారిటీలపై దాడులకు పాల్పడుతున్న బంగ్లాదేశ్ ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని భారతీయ అమెరికన్లు కోరుతున్నారు. ఈ మేరకు బంగ్లాదేశ్‌పై ఆర్థిక ఆంక్షలు విధించడంతో పాటు చర్యలు తీసుకోవాలని వచ్చే ఏడాది ఏర్పాటు కాబోతున్న ట్రంప్ అడ్మినిస్ట్రేషన్‌ని, యూఎస్ కాంగ్రెస్‌ని సంప్రదించడానికి భారతీయ అమెరికన్లు కృషి చేస్తున్నారు. బంగ్లాదేశ్‌పై ఇటీవల డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశంలో హిందువులపై జరిగిన దాడుల్ని ఖండించారు. దీపావళి సందర్భంగా అక్కడ భారతీయ కమ్యూనిటీ సమావేశానికి హాజరైన ట్రంప్ బంగ్లాదేశ్ తీరును ఎండగట్టారు. హిందువులపై జరుగుతున్న హింసకు సంబంధించి బంగ్లాదేశ్‌కి వ్యతిరేకంగా ట్రంప్ వ్యవహరిస్తారనే భారతీయ అమెరికన్ డాక్టర్ భరత్ బరాయ్ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. హిందువులపై దాడులు విషయంలో పరిస్థితి మెరుగుపడకుంటే ఆర్థిక ఆంక్షలను పరిశీలించే ధైర్యమున్న వ్యక్తి ట్రంప్ అని ఆయన అన్నారు." వారి వ్యాపారంలో 80 శాతం వాటా కలిగిన వస్త్ర ఎగుమతులు నిలిచిపోతే, బంగ్లాదేశ్ ప్రజలు ఏం తింటారు..? మహ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వం కేవలం సైన్యంచే నియంత్రించబడుతోంది. అతను కేవలం కీలు బొమ్మ. దేశాన్ని నియంత్రించేది సైన్యమే" అని బరాయ్ అన్నారు.అంతకుముందు దీపావళి వేడుకలకు హాజరైన ట్రంప్ మాట్లాడుతూ..కమలా, జోబైడెన్‌లు ఇద్దరూ ప్రపంచ వ్యాప్తంగా, అమెరికాలోని హిందువులను విస్మరించారని, వారు ఇజ్రాయిల్ నుంచి ఉక్రెయిన్ వరకు ఇబ్బందులు కలిగించారని, మేము అమెరికాను బలపరుస్తామని, శాంతిని తిరిగి తీసుకువస్తామని చెప్పారు. "బంగ్లాదేశ్‌లో మొత్తం గందరగోళ స్థితిలో ఉన్న హిందువులు, క్రైస్తవులు మరియు ఇతర మైనారిటీలపై దాడి మరియు దోపిడీకి గురౌతున్న అనాగరిక హింసను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను" అని ట్రంప్ అన్నారు. రాడికల్ లెఫ్ట్, మత వ్యతిరేక ఎజెండా నుంచి మేము హిందూ అమెరికన్లను రక్షిస్తామని, మీ స్వేచ్ఛ కోసం పోరాడుతామని ట్రంప్ చెప్పారు.

## రోడ్డు పక్కన సూట్‌కేస్‌లో మహిళ మృతదేహం

### ఉత్తర్ ప్రదేశ్‌లో మహిళ దారుణ హత్య

హాపూర్, నవంబర్ 16 : ఉత్తర్ ప్రదేశ్‌లో ఓ మహిళ దారుణ హత్యకు గురైనట్లు తెలుస్తోంది. హాపూర్ జిల్లాలో ఢిల్లీ-లక్నో హైవేపై ఈ రోజు ఎర్రటి సూట్‌కేస్ కనిపించింది. అనుమానం రావడంతో సూట్‌కేస్ ఓపెన్ చేసి చూడగా అందులో మహిళ డెడ్‌బాడీ ఉంది. ముందుగా ఈ సూట్‌కేస్‌ని రోడ్డుపై ప్రయాణికులు గమనించినట్లు పోలీసులు తెలిపారు.మహిళ శరీరం మొత్తం రక్తపు మరకలు ఉన్నాయి. గాయాలతో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. వయసు 25 -30 మధ్య ఉంటుందని భావిస్తున్నారు. ప్రాథమిక నివేదిక అందిన వెంటనే ఫోరెన్సిక్ నిపుణులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆధారాల కోసం అన్ని వివరాలను సేకరించారు. సూట్‌కేస్‌లో యువతి మృతదేహంతో పాటు మరికొన్ని వస్తువులు కూడా దొరికాయి. ఏఎస్పీ వినీత్ భట్నాగర్ మాట్లాడుతూ.. మహిళ గాయాలను బట్టి చూస్తే సుమారు ఒక రోజు ముందు మరణించి ఉండొచ్చని తెలుస్తోందని చెప్పారు. పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. మహిళ హత్యకు దారి తీసిన పరిస్థితులను నిర్ధారించడానికి దర్యాప్తు ప్రారంభించినట్లు చెప్పారు.

## హత్య, దోపిడీ కేసులో మాజీ సీఎంను ఎందుకు ప్రశ్నించకూడదు : హైకోర్టు



చెన్నై,నవంబర్ 16 : కొడనాడు హత్య, దోపిడీ కేసులో అప్పటి ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామిని ఎందుకు విచారించకూడదని మద్రాసు హైకోర్టు ప్రశ్నించింది. దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలిత విశ్రాంతి తీసుకొనేందుకు వెళ్లే నీలగిరి జిల్లా కొడనాడు ఎస్టేట్‌లో 2017 ఏప్రిల్ 23వ తేది ఓం బహదూర్ అనే వాచ్‌మాన్ హత్యకు గురయ్యాడు. అలాగే, ఎస్టేల్‌లో పలు పత్రాలు దోపిడీకి గురయ్యాయని సోలూర్‌మఠం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నీలగిరి సెషన్స్ కోర్టులో ప్రస్తుతం కేసు విచారణ జరుగుతోంది. ఈ కేసుకు సంబంధించి, మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామి, శశికళ, ఇళవరసి, సుధాకరన్, నీలగిరి మాజీ కలెక్టర్ శంకర్, మాజీ ఎంపీ మురలి రమ్య, అన్నాడీఎంకే నేత సజీవన్, ఎస్టేట్ మేనేజర్ రాజన్, సునీల్ తదితరులను విచారించేందుకు అనుమతి కోరుతూ ఈ కేసులో నేరారోపణలు ఎదుర్కొంటున్న దీపు, సదీశన్, సంతోష్ సామి తదితరులు నీలగిరి కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ విచారించిన కోర్టు, ఎస్టేట్ మేనేజర్ నటరాజన్‌ను మాత్రమే విచారించేందుకు అనుమతిస్తూ, మిగిలిన వారిని విచారించాలనే పిటిషన్‌ను గత ఏప్రిల్‌లో తోసిపుచ్చింది. ఈ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతూ దీపు, సదీశన్, సంతోష్ సామి మద్రాసు హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్‌లో... ఈ కేసులో మాజీ ముఖ్యమంత్రి ప్రమేయంపై సయాన్ మాట్లాడిన నేపథ్యంలో, దాని తీవ్రత పరిశీలించడంలో నీలగిరి కోర్టు విఫలమైందన్నారు. జయలలిత మృతి అనంతరం శశికళ, ఇళవరసి నియంత్రణలో కొడనాడు ఎస్టేట్ ఉందన్నారు. అందువల్ల, చోరీ సమయంలో తప్పిపోయిన వస్తువుల గురించి వారికి తెలుస్తుందని, విచారణ బృందం బహిరంగ విచారణ చేయకుండానే ప్రధాన నిందితులను వదిలేసిందని, అందువల్ల నీలగిరి కోర్టు ఉత్తర్వులు కొట్టివేసి, జాబితా నుంచి తొలగించిన వారిని విచారించేందుకు అనుమతించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తి వేల్‌మురుగన్ ఈ పిటిషన్ శుక్రవారం విచారించిన సందర్భంగా ఇప్పుడు సీఎంగా లేని పళనిస్వామిని విపక్షాల సాక్షిగా ఎందుకు విచారించకూడదని ప్రశ్నిస్తూ, తేది ప్రకటించకుండా తీర్పు వాయిదావేశారు.

## బిజెపిని గెలిపిస్తే వనరుల దోపిడీ

### ప్రచారంలో సిపిఎం నేత బృందాకారత్

రాంచి,నవంబర్ 16 : జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే ఇక్కడి వనరులను బడా కార్పొరేట్లు దోపిడి చేస్తారని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ అన్నారు. సిపిఎం అభ్యర్థి లఖన్ లాల్ మండల్‌కు మద్దతుగా జమ్తాడ అసెంబ్లీ నియోజకవర్గంలో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో బృందాకరత్ ప్రసంగించారు. కాబట్టి బిజెపి అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించి తీరాలని, కాషాయ నేతల చొరబాటును అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

## సంగారెడ్డి గురుకుల పాఠశాలలో విద్యార్థిని మృతి..

### ఆందోళన చేపట్టిన కుటుంబ సభ్యులు

సంగారెడ్డి, నవంబర్ 16 : ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన సంగారెడ్డి మండలం కోత్లాపూర్ జ్యోతిబాపులే గురుకులంలో చోటుచేసుకుంది. సంగారెడ్డి గురుకుల పాఠశాలలో స్వాతి అనే విద్యార్థిని 9వ తరగతి చదువుకుంటుంది. స్వాతి స్వస్థలం లింగంపల్లి. అయితే ఇవాళ ఉదయం గదిలో నుంచి స్వాతి ఎంతకు బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన తోటి విద్యార్థులు గురుకుల సిబ్బందికి తెలియజేశారు. దీంతో సిబ్బంది వచ్చి చూడగా స్వాతి ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. దీంతో గురుకుల సిబ్బంది, వెంటనే పోలీసులకు, స్వాతి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి కుటుంబ సభ్యులు, పోలీసులు చేరుకున్నారు. స్వాతి మృతిపై కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. స్వాతి మృతిపై అనుమానం వ్యక్తం చేశారు. తమ కూతురు ఆత్మహత్య చేసుకోలేదని, చంపేశారని ఆరోపించారు. స్వాతి కుటుంబ సభ్యులకు పోలీసులు ఆందోళన విరమించాలని కోరగా న్యాయం జరిగేంత వరకు స్వాతి మృత దేహాన్ని కదలించేది లేదని తేల్చి చెప్పారు.ఈ ఘటనపై సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య మాట్లాడుతూ.. గురుకులంలో ఉదయం ఆరు గంటలకు విద్యార్థిని ఫ్యాన్ కి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిసిందని అన్నారు. ఘటన సమయంలో హాస్టల్ వార్డెన్ లేదనే విషయం విద్యార్థులు చెబుతున్నారని అన్నారు.

## బిజెపి ప్రతిష్టకు కీలకంగా రెండు రాష్ట్రాలు

### జార్ఖండ్, మహారాష్ట్రలో విజయం కోసం అష్టకష్టాలు

### అతిరథ మహారథులంతా ప్రచారంలో నిమగ్నం

న్యూఢిల్లీ,నవంబర్16 : జార్ఖండ్, మహారాష్ట్ర ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా బిజెపి సర్వశక్తులు ఒడ్డుతోంది. ఈ రెండు రాష్ట్రాల్లో విజయం కోసం అతిరథ మహారథులు ప్రచారం చేస్తున్నారు. ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌థాన్,యోగి ఆదిత్యనాథ్ తదితరులంతా రంగంలోకి దిగారు. ఎపి నుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూడా ఎన్‌డిఎకు మద్దతుగా ప్రచారం చేపట్టారు. రెండు రాష్ట్రాల్లోనూ గెలుపు తమదే అన్న ధీమాలో బిజెపి ఉంది. నవంబర్ చివరి వారంలో పార్లమెంట్ సమావేశాలకు ముందే ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు రాబోతున్నాయి. జమిలి ఎన్నికల గురించి పట్టుదలగాఉన్న బిజెపికి ఈ గెలుపు అనివార్యం. ఎన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉంటే అంతగా అనుకూలం కాలగలదు. అందుకే సర్వశక్తులు ఒడ్డుతోంది. గత పదేళ్లలో భారతీయ జనతా పార్టీ ఒక అజేయ శక్తిగా ఎదిగింది. అయినా కాంగ్రెస్ ముక్త భార్త అంతగా పనిచేయలేదు. కాంగ్రెస్ పడిలేచిన తరంగంలా దూసుకుని వస్తోంది. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో విపక్ష స్థానం దక్కించుకుంది. దీంతో రాహుల్ ఛరిష్మా కొంత పెరిగింది. అయితే బిజెపి ప్రజల పరంగా ఇష్టవాత్మనిర్ణయాలు తీసుకోవడం లేదు. పెరుగుతున్న ధరలు, జిఎస్టీ, నిరుద్యోగం, ఉపాధి కల్పన, బ్యాంక్వడ్డీలు, బంగారం ధలు వంటివన్నీ ప్రజలను కుంగదీస్తున్నాయి. దీంతో బిజెపి తాను ఎంతో చేశానని చెప్పుకున్న ప్రజలకు ఎక్కడం లేదు. అందుకే ఎన్నికల్లో ఘన విజయవాలు దక్కడం లేదు. పది సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో భారీ కుంభకోణాలు జరిగాయి. అవినీతి రహిత స్వచ్ఛమైన పాలన, అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే బిజెపిని తిరిగి గెలిపించాలని బిజెపి నేతలు పదేపదే కోరుతున్నారు.

ఢిల్లీలోని బిజెపి కేంద్ర కార్యాలయంలోనూ, రాష్ట్రాల్లోను ప్రతి రోజూ ఒకరిద్దరు చొప్పున బిజెపిలో చేరుతున్నారు. దేశమంతటా డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడాలని పిలుపునిస్తున్నారు. అన్ని రాష్ట్రాల్లోనూ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు. సిద్ధాంతాలను వల్లె వేసే వామపక్షాలు ఇతరుల దయాదాక్షిణ్యాలకోసం అర్రులు చాచడంతో అవి దిగజారిపోయాయి. సీతారం ఏచూరి మరణం కూడా లెఫ్టార్టీల ఉనికికి దెబ్బ. ఈ క్రమంలో జమిలి ఎన్నికల ద్వారా బిజెపి తన పట్టును నిలుపుకోవాలని చూస్తోంది. ఇప్పటికే జమిలిపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నివేదిక సమర్పించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే దీనిపై అటోఇటో తేలనుంది. మరోవైపు బిజెపికి వ్యతిరేకంగా ఇండియాకూటమి కూడా గట్టిగానే ప్రచారం చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే ఇక్కడి వనరులను బడా కార్పొరేట్లు దోపిడి చేస్తారని ఇండియా కూటమినేతలు అన్నారు. కాబట్టి బిజెపి అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించి తీరాలని, కాషాయ నేతల చొరబాటును అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలతో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ వస్తున్న కూటమని గెలిపించాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన కాకుండా బిజెపి మతతత్వ అజెండాతో ప్రచారం దట్టిస్తోందని, ఆదివాసీలకు, ఇతర సామాజిక తరగతుల ప్రజలకు మధ్య చిచ్చురాజేసి జార్ఖండ్‌లో కాషాయ పార్టీ లబ్ది పొందాలని కుయుక్తులు పన్నుతోందని విమర్శించారు. ప్రజలందరికీ విద్య, ఆరోగ్యం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై రాజకీయ నేతలు దృష్టి సారించేలా ప్రజలు డిమాండ్ చేయాలని, అలాంటి ప్రజా సమస్యలపై చర్చ జరగాలని అన్నారు.

## 16 డ్రోన్లు స్వాధీనం



చండీఘడ్, నవంబర్ 16 : పంజాబ్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వద్ద సుమారు 16 డ్రోన్లను బోర్డర్ సెక్యూర్టీ దళాలు స్వాధీనం చేసుకున్నాయి. గడిచిన వారం రోజుల నుంచి ఆ డ్రోన్లను సీజ్ చేశారు. దీనికి తోడు 16 కిలోల మత్తుపదార్థాలను కూడా బీఎస్ఎఫ్ దళాలు పట్టుకున్నాయి. ఆ స్మగ్లింగ్ కేసులో ఇద్దర్ని అరెస్టు చేశారు. నవంబర్ 9 నుంచి 15వ తేదీ వరకు 16 డ్రోన్లను కూల్చివేసినట్లు అధికారులు చెప్పారు. గతంలో ఓ వారంలో అత్యధికంగా 10 డ్రోన్లను సీజ్ చేసేవాళ్లమని, కానీ ఇప్పుడు ఆ సంఖ్య పెరిగినట్లు బీఎస్ఎఫ్ అధికారి తెలిపారు. అమృత్‌సర్, తార్న్ తరన్, గురుదాస్‌పూర్ సెక్టార్లలో ఆ డ్రోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు ఈ ఏడాది 216 డ్రోన్లను రికవరీ చేశారు. అయితే 2023లో మొత్తం 107 డ్రోన్లను స్వాధీనం చేసుకున్నారు. పాకిస్థాన్ భూభాగం నుంచి ఎగురుతున్న ఆ డ్రోన్లతో నార్కోటిక్ పదార్థాలు, ఆయుధాలు, నకిలీ కరెన్సీ సరఫరా చేస్తున్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 17 నవంబర్ 2024





# ఘోరంగా మోసపోయిన హీరోయిన్ తండ్రి

**ఉన్నత పదవి ఇస్తామని చెప్పి రూ. 25లక్షలు వసూలు**

**పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు**



హైదరాబాద్, నవంబర్ 16 : బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దిశా పటానీ తండ్రి జగదీష్ సింగ్ పటానీ మోసానికి గురయ్యారు. ఐదుగురు వ్యక్తులు కలిసి రూ. 25 లక్షల వరకు మోసం చేశారు. ప్రభుత్వ కమీషన్‌లో ఉన్నత పదవి ఇప్పిస్తానని దుండగులు దిశా తండ్రికి హామీ ఇచ్చి చీట్ చేశారు. రిటైర్డ్ డిప్యూటీ ఎస్పీ అయిన దిశా పటానీ తండ్రి జగదీష్ సింగ్ పటానీకి ప్రభుత్వ కమిషన్‌లో ఉన్నత పదవి ఇస్తామని హామీ ఇచ్చి రూ. 25 లక్షల మేరకు మోసం చేశారని బరేలీ పోలీసులు శుక్రవారం తెలిపారు. ఈ ఘటనపై శుక్రవారం సాయంత్రం బరేలీ కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ ఘటన నేపథ్యంలో జగదీష్ పటానీ బరేలీ కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఐదుగురిపై ఫిర్యాదు చేశారు. ఇందులో శివేంద్ర ప్రతాప్ సింగ్, దివాకర్ గార్గ్, జునా అఖారాకు చెందిన ఆచార్య జైప్రకాష్, ప్రీతి గార్గ్ సహా మరో వ్యక్తి ఉన్నారు. ఈ కేసును మోసం, దోపిడీ కింద నమోదు చేశారు. ఈ విషయమై కొత్వాలి పోలీస్‌స్టేషన్ ఇంఛార్జ్ మాట్లాడుతూ విచారణ జరుపుతున్నామని, నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. దిశా తండ్రి జగదీష్ ప్రస్తుతం రిటైర్డ్ డిప్యూటీ సూపరింటెండెంట్‌గా ఉన్నారు. ప్రభుత్వ కమిషన్‌లో ఉన్నత పదవి ఇస్తామని హామీ ఇచ్చిన శివేంద్ర ప్రతాప్ గురించి దిశా తండ్రి పోలీసులకు సమాచారం అందించారు. ఆయనను దివాకర్ గార్గ్, ఆచార్య జైప్రకాష్‌లకు పరిచయం చేశాడు. ఈ వ్యక్తులు తమకు చాలా మంచి రాజకీయ సంబంధాలు ఉన్నాయని, ఈ విధంగా దిశా తండ్రికి ప్రభుత్వ కమిషన్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ వంటి కీలక పదవుల్లో నియమించడంలో సహాయపడతామని ఆరోపించారు. ఆ క్రమంలో శివేంద్రతోపాటు ఇతర వ్యక్తులు తనను రూ. 25 లక్షలు డిమాండ్ చేశారని జగదీష్ ఆరోపించారు. అందులో రూ. 5 లక్షల నగదు, రూ. 20 లక్షలను మూడు వేర్వేరు బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయాలని కోరినట్లు జగదీష్ ఫిర్యాదులో తెలిపారు. వారి రాజకీయ సంబంధాలు నిజమని నిరూపించేందుకు నిందితులు హిమాన్షు అనే వ్యక్తిని పరిచయం చేశారని, తనను తాను స్పెషల్ డ్యూటీ అధికారిగా అభివర్ణించుకున్నారని జగదీష్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ క్రమంలో మూడు నెలలుగా ఎలాంటి మార్పు లేకపోవడంతో జగదీష్ మళ్లీ డబ్బులు అడగడంతో నిందితులు బెదిరించడంతో పాటు అతనితో అసభ్యంగా ప్రవర్తించారని పోలీసు అధికారులు తెలిపారు.

# మళ్లీ బాబు బాదుడే బాదుడు

**ప్రజలు ఏం కొన్నా ఒక్క శాతం అదనపు ట్యాక్స్ కట్టాలి**

**వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్**



అమరావతి, నవంబర్ 16 : వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ మరోసారి ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా మళ్లీ బాబు బాదుడే బాదుడు అంటూ విమర్శించారు. ఎస్జీ ఎస్టీపై ఒక శాతం సర్ ఛార్జ్ విధించుకునే వెసులుబాటు ఇవ్వాలని కేంద్రానికి చంద్రబాబు వినతి పత్రం ఇవ్వడంపై మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సంపద సృష్టించడం అంటే ఇదేనా.. అధికారంలోకి వచ్చిన ఐదు నెలలోనే ఆయన నిజ స్వరూపాన్ని ప్రదర్శిస్తున్నారు అని ఎద్దేవా చేశారు. 2014- 19 పాలనకు మించి బాదుడే బాదుడు కార్యక్రమానికి పదును పెట్టారని సెటైర్ వేశారు. ఇప్పటికే కరెంట్ చార్జీలు పెంచి ప్రజలు నడ్డి విరిచారని మార్గాని భరత్ పేర్కొన్నారు.అలాగే, ప్రజలు ఏం కొన్నా 1 శాతం అదనపు ట్యాక్స్ కట్టాలి అని మార్గాని భరత్ రామ్ ఆరోపించారు. అసలు సర్ ఛార్జ్ విధింపు ఎందుకోసం? ఎవరి కోసం? అని ప్రశ్నించారు. మీరు ఎన్నికల్లో ఏం చెప్పారు? నేను సంపద సృష్టిస్తా అన్నారా? లేదా? మరి ఆ సంపద ఎక్కడుంది?.. ఇంతకన్నా దారుణం ఏమైనా ఉందా?.. అసలు సర్ ఛార్జ్ రూపంలో వచ్చే డబ్బును ఎక్కడ ఖర్చు చేయాలని అనుకుంటున్నారు? అని అడిగారు. మీరు తెచ్చిన అప్పులు ఏమవుతున్నాయి?.. రూ.57 వేల కోట్లు ఏం చేశారు?.. ఎవరి జేబుల్లోకి ఆ డబ్బు వెళ్లింది? మీ ఐదారు నెలల పాలనలో చెప్పుకోదగ్గ ఒక్క స్కీం లేదని వైసీపీ మాజీ ఎంపీ భరత్ విమర్శించారు.ఇక, ఒక్క పనీ లేదు.. ఆ డబ్బులన్నీ ఎక్కడికి పోతున్నాయి? అని మాజీ ఎంపీ మార్గాని భరత్ ప్రశ్నించారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ డ్.. రాష్ట్ర ప్రజలపై ఇప్పటికే రూ. 25 వేల కోట్ల భారం మోపారని మండిపడ్డారు. మీరు చెప్పింది అబద్ధం కాదా?.. మీరు అడుగుతున్న సర్ ఛార్జ్ ని ఎవరి కోసం వాడాలనుకుంటున్నారు? అని అడిగారు. ప్రజలు చెల్లించే ప్రతి రూపాయి పైనా ఇది భారం అవుతుంది.. ప్రజలు భరించే డబ్బులు ఎవరి కోసం వాడాలనుకుంటున్నారు? అని క్వశ్చన్ చేశారు.

# చెన్నైలో 'తెలుగు భవనం'

**ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి**

**పవన్ కల్యాణ్‌కు పీపుల్ ఫౌండేషన్ విజ్ఞప్తి**

చెన్నై,నవంబర్ 16 : చెన్నైలో 'తెలుగు భవనం' నిర్మాణం చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు తమిళనాడు తెలుగు పీపుల్ ఫౌండేషన్ విజ్ఞప్తి చేసింది. మంగళగిరిలో పవన్ కల్యాణ్‌తో భేటీ అయిన ఫౌండేషన్ వ్యవస్థాపకులు దేవరకొండ రాజు నేతృత్వంలోని ప్రతినిధుల బృందం.. తమిళనాడులోని తెలుగువారి స్థితిగతులను వివరించింది. చెన్నై, కోయంబత్తూరు, కాంచీపురం, మదురై, చెంగల్పట్టు, తిరువళ్లూరు, తిరుత్తణి, కృష్ణగిరి ప్రాంతాల్లో తెలుగువారు అధికంగా వున్నారని, వివిధ రంగాల్లో వారు స్థిరపడ్డారని వివరించింది. జయలలిత ముఖ్యమంత్రిగా వున్న సమయంలో చెన్నైలో తెలుగు భవనం నిర్మాణానికి అంగీకరించారని, అయితే కాలక్రమంలో ఆ ప్రాజెక్టు ముందుకు కదల్లేదని వారు వెల్లడించారు. ఇప్పుడైనా ఆంధప్రదేశ్ ప్రభుత్వం చెన్నైలో తెలుగు భవన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఫౌండేషన్ తరపున చేస్తున్న సామాజిక సేవలను, తెలుగు భాష, సంస్కృతుల కోసం చేస్తున్న కృషిని ప్రతినిధుల బృందం వివరించగా, ఉపముఖ్యమంత్రి అభినందించారు. ఈ భేటీలో దేవరకొండ రాజుతో పాటు ప్రొఫెసర్ కె.శ్రీనివాసరావు, ఏఎం.మనోజ్, ప్రియా శ్రీధర్, బి.రఘునాథ్ తదితరులున్నారు.

# అమరావతి నిర్మాణంలో సింగపూరును భాగస్వామిగా చేయండి

**వరదల ధాటికి అతలాకుతలమైన విజయవాడ అతలాకుతలం**

**నగరాన్ని ఆదుకునేందుకు సహకరించండి**

**రాష్ట్ర జీఎస్టీపై సర్ ఛార్జ్ విధించే వెసులుబాటు కల్పించండి**

**తాత్కాలికంగా ఒక శాతం అదనపు సర్ చార్జీకి అనుమతించండి**

**నదుల అనుసంధానంతో ఏపీని కరువు రహితంగా మార్చండి**

**రాష్ట్రానికి కేంద్రం నుంచి సహాయ సహకారాలు అందించండి**

**నిర్మల సీతారామన్‌తో భేటీలో సీఎం చంద్రబాబు**

**సీతారామన్, జైశంకర్‌తో సీఎం చంద్రబాబు భేటీ**



అమరావతి, నవంబర్ 16 : రెండురోజుల టూర్‌లో భాగంగా ఢిల్లీ వెళ్లిన సీఎం చంద్రబాబు బిజి బిజీగా ఉన్నారు. కేంద్ర మంత్రులను కలుస్తూ రాష్ట్రానికి ఆర్థిక సాయం చేయాలని కోరారు. అమరావతి నిర్మాణంలో సింగపూర్ ప్రభుత్వాన్ని భాగస్వామిగా చేయాలని కోరారు. శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లిన సీఎం చంద్రబాబు ఎయిర్‌పోర్టు నుంచి అధికారిక నివాసానికి చేరుకున్నారు. తొలుత కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో దాదాపు 45 నిమిషాల సేపు సమావేశమయ్యారు. వరదల ధాటికి అతలాకుతలమైన విజయవాడ నగరాన్ని ఆదుకునేందుకు రాష్ట్ర జీఎస్టీపై తాత్కాలికంగా ఒక శాతం అదనపు సర్ ఛార్జ్‌ని విధించే వెసులుబాటు కల్పించాలని కోరారు. అలాగే కేంద్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నదుల అనుసంధానం గురించి చర్చ జరిగింది. గోదావరి-కృష్ణా-పెన్నా నదుల అనుసంధానంతో ఏపీని కరువు రహితంగా మార్చాలని భావిస్తున్నామన్నారు. ఇది ఏపీకి ముఖ్యమైన అంశంగా చెప్పుకొచ్చిన సీఎం, కేంద్రం నుంచి సహాయ సహకారాలు అందించాలని కోరారు. నదుల అనుసంధానం విషయంలో యూపీ, ఎంపీ రాష్ట్రాల(కెన్-బెట్వా రివర్ లింకింగ్) మాదిరిగా ఏపీకి సాయం చేయాలని కోరారు. దీంతో కరువు పీడిత ప్రకాశం, రాయలసీమ ప్రాంతాలకు త్రాగు, సాగు నీరు అందించవచ్చని సీతారామన్‌కు వివరించారు.నదుల అనుసంధానం సాయంపై సానుకూలంగా స్పందించిన ఆర్థికమంత్రి, దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆమె సూచించారు. కొన్ని నీటిపారుదల ప్రాజెక్టుకు శ్రీకారం చుడుతున్నామని వాటికి నిధులు సహాయం చేయాలని చెప్పుకొచ్చారు. విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సీఎం చంద్రబాబు అరగంటకు పైగానే భేటీ అయ్యారు. అమెరికాలో నూతన ప్రభుత్వం ఏర్పాటు, తీసుకోనున్న పాలసీలు, భారత ఆర్థిక రంగంపై ప్రభావం గురించి ఇద్దరి మధ్య చర్చ జరిగింది. ఏపీ నుండి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు అమెరికాలో విద్యనభ్యసించడానికి వెళ్తుండడంతో వారిపై అమెరికా నూతన ప్రభుత్వ విధానాల ప్రభావంపై ఆయనతో చర్చించారు. విదేశాలకు వెళ్లే సమయంలో ఏపీ విద్యార్థులకు ఎదురవుతున్న ఇమ్మిగ్రేషన్ సమస్యలను ప్రధానంగా ప్రస్తావించారు. దీనికితోడు అమరావతి నిర్మాణంలో సింగపూర్ ప్రభుత్వాన్ని భాగస్వామిగా చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చేసిన వినతిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్టు తెలుస్తోంది. దేశ ఆర్థిక రంగంలో కీలకపాత్ర పోషిస్తున్న ఏపీ, మరింత త్వరితగతిన అభివృద్ధి సాధించడానికి పెట్టుబడులు ఆకర్షించడంలో కేంద్ర విదేశాంగ శాఖ సహాయ సహకారాలను అందించాలని విన్నవించారు.

# ప్రతి పేదోడికి కూడు, గూడు లక్ష్యంగానే టీడీపీ పాలన

**ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**



అమరావతి, నవంబర్ 16 : తెలుగుదేశం పార్టీ ప్రతి పేదవాడికి కూడు, గూడు, నీడ ఉండాలనే లక్ష్యంతో పనిచేసిందని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. టిడ్కో ఇళ్లపై అసెంబ్లీలో లఘు చర్చ జరిగింది. ఈ విషయంపై ఆంజనేయులు కీలక విషయాలు తెలిపారు. 7 లక్షలు ఇళ్లను గతంలో ఎన్డీఏ ప్రభుత్వం శాంక్షన్ చేశారని అన్నారు. మొదటి దశలో 4 లక్షల 54 వేల ఇళ్లకు టెండర్‌లు పిలిచారని గుర్తుచేశారు. 2019 ప్రారంభానికి 3 లక్షల 13 వేల 832 ఇల్లు 90 శాతం పూర్తి అయ్యాయని వివరించారు. ఒక్క రూపాయికి ఇల్లు ఇస్తామని జగన్ మోసం చేశారని విమర్శించారు. ఏడాదికి 5 లక్షలు ఇల్లు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక వాటిని పట్టించుకోలేదని అన్నారు. ఐదేళ్లలో 25 వేల ఇల్లు అన్నారని.. అయితే పట్టించుకోలేదని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డికు ప్యాలెస్‌లు కావాలని అన్నారు. బెంగళూరు, హైదరాబాద్, రుషికొండలో వాటిని కట్టారని చెప్పారు. రూ.430 కోట్లు ఖర్చు చేసి రుషికొండ ప్యాలెస్ కట్టారన్నారు. పేదవాడికి ఒక సెంట్ ఇల్లు అని, జగనన్న కాలనీ అన్నారని...అందులోనూ అక్రమాలు జరిగాయని తెలిపారు. ఎన్డీఏ మళ్లీ వచ్చి ఉంటే ఈ లక్షలాది ఇల్లు పూర్తి అయ్యేవని అన్నారు. ఇల్లు రాకపోగా పేదలకు బ్యాంక్‌ల నుంచి వాయిదాలు కట్టమని నోటీసులు వచ్చాయని అన్నారు. టిడ్కో ఇళ్ల కోసం రూ. 17 కోట్లు వడ్డీ చెల్లించారని... పేదవాడి డిపాజిట్లు చెల్లించలేదని అన్నారు. ఈ ఇళ్లను కూడా పేద వాళ్లకు కాకుండా వాళ్ల ఇష్టం వచ్చిన వాళ్లకు ఇచ్చారని చెప్పారు. 90 శాతం ఇల్లు పూర్తి అయినవి కూడా ఐదేళ్లలో పూర్తి చేయలేదని మండిపడ్డారు. వినుకొండలో 1200 ఇల్లు ప్రారంభిస్తే వాటిలో ఒకటి కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా కోకొల్లలుగా ఉన్నాయన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి ప్రజలకు చాలా నష్టం వాటిల్లిందని జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు.

# టీవీకేకు కోటికి పైగా దాటిన సభ్యత్వాలు



చెన్నై,నవంబర్ 16 : విక్రవాండిలో తమిళగ వెట్రి కళగం(టీవీకే) తొలి మహానాడు విజయవంతంగా ముగిసి నెల రోజులు కూడా పూర్తి కాకముందే ఆ పార్టీలో సభ్యత్వం ఊపందుకుంది. నిర్వాహకుల అంచనాలను పటాపంచలు చేస్తూ సభ్యత్వం కోటికి చేరుకుంది. 2026 అసెంబ్లీ ఎన్నికలపై దృష్టిసారిస్తూ టీవీకే నేత విజయ్ తొలిమహానాడును విక్రవాండిలో నిర్వహించి పార్టీ సిద్ధాంతాలను ప్రకటించారు. అక్టోబరు 27న మహానాడు జరిగే సమయానికి ఆ పార్టీలో సుమారు 75 లక్షలకు పైగా సభ్యత్వాలున్నాయి. మహానాడు ఏర్పాట్ల కారణంగా సభ్యత్వ నమోదును కొన్ని రోజులపాటు ఆపారు. మహానాడు ముగిసిన కొద్ది రోజుల తర్వాత మళ్ళీ ఆన్‌లైన్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించగా ఆ పార్టీ నేతలు కూడా ఊహించని విధంగా లక్షల సంఖ్యలో దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితం ఒకే సమయంలో లక్షలాది మంది ఆన్‌లైన్‌లో సభ్యత్వం కోసం దరఖాస్తు చేయడంతో పార్టీ యాప్ సర్వర్ స్తంభించింది. ఆ తర్వాత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లతో సర్వర్ చక్కదిద్దటంతో మళ్ళీ సభ్యత్వ ముమ్మర కార్యక్రమం ఊపందుకుంది. ఈ విషయమై పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్ ఒకట్రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటన చేస్తారని తెలుస్తోంది.

# ప్రాణం తీసిన సెల్ ఫోన్ వ్యసనం..

**ఆరేళ్ల బాలుడు మృతి**

కర్నూలు, నవంబర్ 16 : అప్పటి వరకు కళ్ల ముందు ఆడుకున్న పిల్లాడు, సరదాగా బంధువులతో కలిసి తిరిగిన వాడు.. అనుకోని ప్రమాదంలో చిక్కుకుంటాడని ఎవరూ ఊహించలేదు. అల్లారు ముద్దుగా ఇంట్లో సందడి చేసే చిన్నారి.. ఆ సందడిలోనే కనుమరుగవుతాడన అనుకోలేదు. అప్పటి వరకు అమ్మ అంటూ ఆప్యాయంగా పిలిచిన పిలుపులు కాస్తా భయంతో పెట్టే కేకలుగా మారగా, ఆ తల్లి తల్లడిల్లిపోయ దృశ్యం కనిపించింది. కాస్త వేడి నీళ్లతో స్నానం చేయించేందుకే వెనుకాడే కన్న తల్లికి.. సలసలలాడే వేడి సాంబురు గిన్నెలో పడి అల్లాడుతున్న కొడుకుని చూసి గుండె ఆగినంత పనైది. ఈ హృదయ విదారక ఘటన కర్నూలు జిల్లాలోని చోటుచేసుకుంది. తెలంగాణాలోని గద్వాల్ జిల్లా వడ్డేపల్లి మండలం పైపాడుకు చెందిన వీరేశ్ కుటుంబం.. జీవనోపాధి కోసం కర్నూలు జిల్లా గోనేగండ్ల మండలంలోని ఎన్ గోడు గ్రామానికి వలస వెళ్లింది. అక్కడి బంధువులతో కలిసి జీవిస్తోంది. వీరేశ్ కు ముగ్గురు పిల్లలు.. వారిలో ఇద్దరు ఆడపిల్లలు కాగా, ఓ అబ్బాయి. ముగ్గురు పిల్లల అల్లరితో ఎప్పుడూ సరదాగా ఉండే ఇంట్లో.. అనుకోని విషాదం చోటుచేసుకుంది.వీరేశ్ బంధువుల ఇంట్లో శుభకార్యం జరుగుతుండడంతో అంతా ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. పెద్దలంతా పనుల్లో ఉండగా, పిల్లలు సరదాగా ఆడుకుంటున్నారు. ఈ సమయంలోనే మొబైల్ ఫోనుకు బాగా అలవాటు పడిన వీరేశ్ కొడుకు జగదీస్ (6).. ఫోన్ చూస్తూ అక్కడే తిరుగుతున్నాడు. అక్కడే ఉన్నాడుగా అని వారి పనుల్లో మునిగిపోయిన పెద్దలు, తల్లిదండ్రులకు.. ఆ ఫోన్ రూపంలో మృతువుకు దారి దొరుకుతుందని అనుకోలేదు. ఎక్కడికీ వెళ్లకుండా, ఎలాంటి ప్రమాదాల జోలికి వెళ్లకుండా ఫోన్ చూస్తూ ఒక్కచోటే ఉంటాడులే అనుకున్న వారి తల్లిదండ్రులకు.. ఒక్కసారిగా పెద్దపెట్టున బాలిడి కేకలు వినిపించాయి. కంగారుతో.. పరుగులు పెట్టిన తల్లిదండ్రులు, ఇంట్లో పెద్దలకు గుండెలు పగిలిపోయే దృశ్యాలు కనిపించాయి.శుభకార్యం జరుగుతున్న ఇంటి పక్కన గుడిసెలో వంటలు చేశారు. అక్కడే వాటిని ఉంచి.. భోజనం సమయానికి తీసుకురావాలనే ఆలోచన చేశారు. అప్పటికే వంటలన్నీ పూర్తవగా, పెద్దలు మిగతా పనిలో పడిపోయారు. సరిగా ఆ సమయంలోనే.. ఫోన్ చూస్తూ లోకాన్ని మరిచిపోయిన బాలుడు.. నేరుగా వెళ్లి సాంబారు గిన్నెపై కూర్చొన్నాడు. కనీసం.. అది కాలుతుంది అనే ఆలోచన కూడా లేనంతంగా.. ఫోన్ లో మునిగిపోయిన బాలుడు, గిన్నెపై కూర్చోవడంతో.. ఒక్కసారిగా మూతజారిపోయి.. బాలుడు సాంబారులో పడిపోయాడు.సలసల కాగిపోతే సాంబారు వేడికి.. బాలుడు ఆర్తనాదాలు పెట్టగా.. అరుపులు విని తల్లి లక్ష్మి, బంధువులు వంటల వద్దకు వెళ్లి చూడగా సాంబారు గిన్నెలో బాలుడు కనిపించాడు. అప్పటికే తీవ్ర గాయాలు కాగా.. బయటకు తీసి చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. వేడివేడి సాంబారులో పడి శరీరం, ఇతర అవయవాలు తీవ్రంగా దెబ్బతినడంతో.. చికిత్స పొందుతూ బాలుడు జగదీశ్(6) మృతి చెందాడు. దాంతో.. బాలుడి కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్రంగా విలపిస్తున్నారు.



# తుది జట్టులో నితీశ్‌కు ఛాన్స్ ఇవ్వండి: రవిశాస్త్రి






సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసిన భారత్ మరో టెస్టు సిరీస్ సమరానికి సిద్ధమవుతోంది. నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (2024-25)లో టీమిండియాకు ఇదే చివరి సిరీస్. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే రోహిత్ సేన ఈ సిరీస్ అత్యంత కీలకం. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కనీసం 4-0తో విజయం సాధిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా భారత్ ఫైనల్‌కు చేరుకోగలదు. మరోవైపు ఆస్ట్రేలియాకు కూడా ఈ సిరీస్ ఎంతో కీలకం కానుంది. శ్రీలంక సిరీస్‌తో కలిపి ఆడాల్సిన ఏడు మ్యాచ్‌ల్లో అయిదు విజయాలు సాధించాల్సి ఉంది. దీంతో సిరీస్ హోరాహోరీగా సాగడం ఖాయంగా అనిపిస్తోంది. అయితే గత రెండు ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ విజయఢంకా మోగించినప్పటికీ, ప్రస్తుతం ఫేవరేట్‌గా బరిలోకి దిగుతున్నప్పటికీ.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని అందుకోవాలంటే భారత్ తీవ్రంగా శ్రమించాల్సిందే. టాస్, తుది జట్టు ఎంపిక నుంచి ఫీల్డింగ్ మోహరింపు వరకు పదునైన వ్యూహాలతో బరిలోకి దిగాల్సి ఉంది. అయితే ఈ క్రమంలో టీమిండియా మేనేజ్మెంట్‌కు తుదిజట్టు ఎంపిక గురించి మాజీ కోచ్ రవిశాస్త్రి కీలక సూచనలు చేశాడు. కోచ్‌గా ఆస్ట్రేలియా పర్యటనలో కంగారూలను ఓడించిన అనుభవం రవిశాస్త్రికి ఉంది. అయితే ఈ ప్రముఖ వ్యాఖ్యాత.. రోహిత్ గైర్హాజరీ అయితే భారత తుదిజట్టు ఎంపిక ఎలా ఉండాలో వివరించాడు. ఆస్ట్రేలియాలో ఇండియా-ఏ తరఫున అభిమన్యు ఈశ్వరన్ నిరాశపరిచాడని, రోహిత్ గైర్హాజరీలో ఈ యువ ప్లేయర్‌ను ఓపెనర్‌గా పంపవద్దని చెప్పాడు. గత పర్యటనలో ఓపెనర్‌గా అనుభవం ఉన్న శుభ్‌మన్ గిల్‌ను యశస్వీ జైస్వాల్‌కు తోడుగా బరిలోకి దించాలని సూచించాడు. కేఎల్ రాహుల్‌ను వన్‌డౌన్‌లో పంపాలని రవిశాస్త్రి తెలిపాడు. ఫామ్, పరుగులను లెక్కలోకి తీసుకోకుండా కాళ్ల కదలికలు, టెక్నిక్ ఆధారంగా మూడో స్థానంలో రాహుల్‌కు అవకాశం ఇవ్వాలని అన్నాడు. ఆ తర్వాతి బ్యాటింగ్ ఆర్డర్‌లో విరాట్ కోహ్లి, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్‌ను వరుసగా పంపించాలని పేర్కొన్నాడు. ఇండియా-ఏ తరఫున అదరగొట్టిన ధ్రువ్ జురెల్‌ను స్పెషలిస్ట్ బ్యాటర్‌గా తుదిజట్టులో సెలక్ట్ చేయాలని వెల్లడించాడు. కేవలం ఒక్క స్పిన్నర్‌ను మాత్రమే తీసుకోవాలని, అలాగే పేస్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డికి ప్లేయింగ్-11లో అవకాశం ఇవ్వాలని సూచించాడు. రవీంద్ర జడేజా లేదా వాషింగ్టన్ సుందర్‌లలో ఒకరికి అవకాశం ఇవ్వాలని రవిశాస్త్రి అన్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్‌లతో పాటు నితీశ్ రెడ్డి పేస్ బాధ్యతల పంచుకుంటాడని తెలిపాడు. నితీశ్ మంచి స్పెల్స్‌తో పాటు బ్యాటింగ్ చేయగలడని, గత పర్యటలో శార్దూల్ ఠాకూర్ పోషించిన పాత్రను సమర్థవంతంగా నిర్వర్తించగలడని శాస్త్రి తెలిపాడు. రవిశాస్త్రి సూచించిన భారత తుది జట్టు: శుభ్‌మన్ గిల్, యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా/వాషింగ్టన్ సుందర్, నితీశ్ కుమార్ రెడ్డి, జస్‌ప్రీత్ బుమ్రా, ఆకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్.

# మూడు విభాగాల్లోనూ పేలవ ప్రదర్శనే ఓటమికి కారణం

## టీ20 సిరీస్ ఓటమి అనంతరం దక్షిణాఫ్రికా కెప్టెన్ మార్‌క్రమ్

సొంత గడ్డపై భారత్ చేతిలో దక్షిణాఫ్రికా ఘోర పరాభవం చవిచూసింది. నాలుగు మ్యాచుల టీ20 సిరీస్‌లో 3-1 తేడాతో ఓడిపోయింది. జోహెన్నెస్‌బర్గ్ వేదికగా శుక్రవారం జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో ఓటమి అనంతరం దక్షిణాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్ మాట్లాడాడు. సిరీస్ ఓటమిపై స్పందించాడు. మూడు విభాగాల్లోనూ (బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్)లో పేలవ ప్రదర్శనే కారణం అని చెప్పాడు. ఈ ఓటమి బాధించిందని అన్నాడు. ఇక నాలుగో టీ20 మ్యాచ్‌లో వైడ్‌ల రూపంలో 17 పరుగులు సమర్పించడం పై అసంతృప్తిని వ్యక్తం చేశాడు. ఈ మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్ సమం చేయాలని భావించినట్లు చెప్పుకొచ్చాడు. అయితే.. అన్ని విభాగాల్లో విఫలం కావడంతో ఓడిపోయామన్నాడు. నిజాయితీగా చెప్పాలంటే భారత జట్టు అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో ఒత్తిడి తీసుకువచ్చిందన్నాడు. బంతులను నేరుగా స్టంప్స్ పైకి వేయాలన్నాడు. రెండు లేదా మూడు వైడ్లు వేస్తే ఓకే కానీ 15 ప్లస్ వైడ్స్ వేయడం సరైంది కాదన్నాడు. తమ ప్రణాళికలను మైదానంలో సమర్థవంతంగా అమలు చేయలేకపోయామని చెప్పుకొచ్చాడు. జట్టు సరైన మార్గంలో నడవాల్సి ఉందని, 2026 టీ20 ప్రపంచకప్‌లోపు సాధిస్తామనే ధీమాను వ్యక్తం చేశాడు. ఇక ఈ సిరీస్‌లో మార్కో జాన్సెన్, గెరాల్డ్ కొయెట్జీ ప్రదర్శనలు సానుకూలాంశలు అని మార్‌క్రమ్ చెప్పాడు. ఇక నాలుగో టీ20 మ్యాచ్ విషయానికి వస్తే.. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 283 పరుగులు చేసింది. తిలక్ వర్మ (120 నాటౌట్‌బీ 47 బంతుల్లో 9 ఫోర్లు, 10 సిక్సర్లు), సంజూ శాంసన్ (109 నాటౌట్‌బీ 56 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్సర్లు ) మెరుపు శతకాలతో చెలరేగారు. అభిషేక్ శర్మ (36బీ 18 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లు) రాణించాడు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో సౌతాఫ్రికా 18.2 ఓవర్లలో 148 పరుగులకే కుప్పకూలింది. దీంతో భారత్ 135 పరుగుల తేడాతో గెలుపొందింది.

# ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ షెడ్యూల్ మార్పు




వచ్చే ఏడాది జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ షెడ్యూల్‌లో ఐసీసీ మార్పులు చేసింది. ట్రోఫీ టూర్‌ను పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లో నిర్వహించడంపై భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో.. గ్లోబల్ బాడీ ఆఫ్ క్రికెట్ పీఓకేను చేర్చని సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. ట్రోఫీ టూర్ ఇప్పుడు కరాచీ, రావల్పిండి, ఇస్లామాబాద్, ఖైబర్ పఖ్తుంక్వాలో జరుగనుంది. తాజాగా.. ఐసీసీ పురుషుల ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఐసీసీ తన 'గ్లోబల్ ట్రోఫీ టూర్'ని శనివారం ప్రకటించింది. ఇస్లామాబాద్‌లో టూర్ ప్రారంభం కానుందని ఐసీసీ పేర్కొంది.ట్రోఫీ టూర్ పాకిస్తాన్ రాజధాని నవంబర్ 16న ఇస్లామాబాద్‌లో ప్రారంభం కానుంది. నవంబర్ 17న తక్షిలా, ఖాన్‌పూర్.. నవంబర్ 18న అబోటాబాద్, నవంబర్ 19న ముర్రే, నవంబర్ 20న నథియా గలీ, నవంబర్ 22 నుండి 25న కరాచీలో ముగుస్తుంది. అంతకుముందు.. నవంబర్ 14న పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) స్కర్దు, ముర్రీ, హుంజా, ముజఫరాబాద్ వంటి నగరాలలో ట్రోఫీ నిర్వహిస్తుందని ప్రకటించింది. కాగా.. భద్రతా సమస్యలపై టీమిండియా పాకిస్తాన్‌కు వెళ్లడం లేదన్న సంగతి తెలిసిందే..

**ట్రోఫీ టూర్ యొక్క ముఖ్య తేదీలు:**

16 నవంబర్ - ఇస్లామాబాద్, పాకిస్తాన్
17 నవంబర్ - తక్షిలా మరియు ఖాన్పూర్, పాకిస్తాన్
18 నవంబర్ - అబోటాబాద్, పాకిస్తాన్
19 నవంబర్- ముర్రే, పాకిస్తాన్
20 నవంబర్- నథియా గాలి, పాకిస్థాన్
22 - 25 నవంబర్ - కరాచీ, పాకిస్తాన్
26 - 28 నవంబర్ - ఆఫ్ఘనిస్తాన్
10 - 13 డిసెంబర్ - బంగ్లాదేశ్
15 - 22 డిసెంబర్ - దక్షిణాఫ్రికా
25 డిసెంబర్ - 5 జనవరి - ఆస్ట్రేలియా
6 - 11 జనవరి - న్యూజిలాండ్
12 - 14 జనవరి - ఇంగ్లండ్
15 - 26 జనవరి - భారతదేశం
27 జనవరి - ఈవెంట్ ప్రారంభం- పాకిస్తాన్

# నా బేసిక్స్‌ను కొనసాగిస్తూ ప్రశాంతంగా బ్యాటింగ్ చేశాను

## తెలుగు కుర్రాడు తిలక్ వర్మ

జొహానెస్‌బర్గ్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన ఆఖరి టీ20లో భారత్ ఘన విజయం సాధించింది. 135 పరుగుల తేడాతో నెగ్గి నాలుగు టీ20ల సిరీస్‌ను 3-1తో కైవసం చేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 283 పరుగుల భారీ స్కోరు చేసింది. తిలక్ వర్మ (120 నాటౌట్‌బీ 47 బంతుల్లో, 9 ఫోర్లు, 10 సిక్సర్లు), సంజు శాంసన్ (109 నాటౌట్‌బీ 56 బంతుల్లో, 6 ఫోర్లు, 9 సిక్సర్లు) అజేయ శతకాలతో విధ్వంసం సృష్టించారు. అభిషేక్ శర్మ (36బీ 18 బంతుల్లో, 2 ఫోర్లు, 4 సిక్సర్లు) పరుగులు చేశాడు. సిపామ్లా (1/58) ఒక్క వికెట్ తీశాడు. అనంతరం కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 18.2 ఓవర్లలో 148 పరుగులకే కుప్పకూలింది. హెన్రిచ్ క్లాసెస్ (43బీ 29 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు), డేవిడ్ మిల్లర్ (36బీ 27 బంతుల్లో, 2 ఫోర్లు, 3 సిక్సర్లు) టాప్ స్కోరర్లు. భారత బౌలర్లలో అర్షదీప్ సింగ్ (3/20) మూడు వికెట్లు, వరుణ్ చక్రవర్తి (2/42), అక్షర్ పటేల్ (2/6) చెరో రెండు వికెట్లు, హార్దిక్, రమన్‌దీప్, రవి బిష్ణోయ్ తలో వికెట్ తీశారు. తెలుగు కుర్రాడు తిలక్ వర్మకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది. అయితే వరుస సెంచరీలతో చెలరేగుతున్న తిలక్ శతక సంబరాలు భిన్నంగా ఉన్నాయి. సాధారణంగా ప్రతి ప్లేయర్ సెంచరీ తర్వాత హెల్మెట్, బ్యాటుతో అభిమానులకు అభివాదం చేస్తుంటాడు. మరికొందరు ఆటగాళ్లు ఆవేశంగా, ప్రత్యేకమైన మార్కలతో సెలబ్రేషన్స్ చేస్తుంటారు. కానీ తిలక్ వర్మ ఆవేశంగా సంబరాల అనంతరం, ఒక చేతిని తన చెవి వద్ద, మరో చేతిని ఆకాశం వైపు చూస్తూ సెలబ్రేషన్స్ చేశాడు. అలా ఎందుకు చేశాడో మ్యాచ్ అనంతరం తిలక్ వివరించాడు."గతేడాది ఇదే మైదానంలో తొలి బంతికే డకౌటయ్యాను. ఇక ఈ ఇన్నింగ్స్ జట్టుకు, సిరీస్ సాధించడానికి ఎంతో కీలకంగా మారింది. గత మ్యాచ్‌లో తగ్గట్లుగానే నా బేసిక్స్‌ను కొనసాగిస్తూ ప్రశాంతంగా బ్యాటింగ్ చేశాను. అయితే దక్షిణాఫ్రికాలోని సవాలైన పరిస్థితుల్లో వరుసగా రెండు సెంచరీలను ఊహించలేదు. ఈ ఫీలింగ్‌ను మాటల్లో చెప్పలేకపోతున్నాను. దేవునికి, కెప్టెన్ సూర్యకు కృతజ్ఞతలు చెప్పాలి. ఇక సెలబ్రేషన్స్ గురించి చెప్పాలంటే.. గత కొన్ని నెలల్లో గాయానికి గురయ్యాను. కానీ దేవునిపై, నా ప్రక్రియపై విశ్వాసాన్ని ఉంచి కొనసాగించాను. అందుకే భగవంతునికి అంకితమిచ్చేలా సంబరాలు చేశాను" అని తిలక్ వర్మ పేర్కొన్నాడు.

# తొలి టెస్టుకు శుభ్‌మన్ గిల్ దూరమయ్యే అవకాశాలు



సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసిన భారత్ మరో టెస్టు సిరీస్ సమరానికి సిద్ధమవుతోంది. నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (2024-25)లో టీమిండియాకు ఇదే చివరి సిరీస్. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే రోహిత్ సేన ఈ సిరీస్ అత్యంత కీలకం. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కనీసం 4-0తో విజయం సాధిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా భారత్ ఫైనల్‌కు చేరుకోగలదు. మరోవైపు ఆస్ట్రేలియాకు ఈ సిరీస్ ఎంతో కీలకం కానుంది. శ్రీలంక సిరీస్‌తో కలిపి ఆడాల్సిన ఏడు మ్యాచ్‌ల్లో అయిదు విజయాలు సాధించాల్సి ఉంది. దీంతో సిరీస్ హెూరాహెూరీగా సాగడం ఖాయంగా అనిపిస్తోంది. అయితే ప్రాక్టీస్‌లో భారత ఆటగాళ్లకు వరుసగా గాయాలవుతున్నాయి. సిరీస్ ఆరంభం కాకముందే ఏకంగా ముగ్గురు స్టార్ ప్లేయర్లు గాయపడ్డారు. కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లిలకు గురువారం గాయాలైన విషయం తెలిసిందే. తాజాగా ఆ జాబితాలో శుభ్‌మన్ గిల్ కూడా చేరాడు.శుభ్‌మన్ గిల్ బొటనవేలు ఫ్రాక్చర్ అయ్యింది. స్లిప్‌లో క్యాచ్ పడుతుండగా గాయపడ్డాడు. స్కానింగ్ అనంతరం గిల్‌కు తీవ్రమైన గాయం అయినట్లు తెలుస్తోంది. నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా జరగనున్న తొలి టెస్టుకు అతను దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. "మ్యాచ్ సిమ్యులేషన్‌లో ఫీల్డింగ్ చేస్తుండగా శుభ్‌మన్ గిల్ బొటనవేలుకు గాయమైంది. వైద్యసిబ్బంది సూచనల మేరకు స్కానింగ్ చేయగా బొటనవేలు ఫ్రాక్చర్ అయినట్లు తెలిసింది. తొలి టెస్టుకు అందుబాటులో ఉండటం దాదాపు కష్టమే. రెండో టెస్టు ప్రారంభ సమయానికి మాత్రం పూర్తిగా కోలుకోగలడు" అని సంబంధిత వర్గాలు తెలిపాయి.అంతకుముందు కేఎల్ రాహుల్ గాయపడిన విషయం తెలిసిందే. ప్రసిధ్ కృష్ణ వేసిన బంతికి రాహుల్ మోచేతికి గాయమైంది. నొప్పి తీవ్రత, సుదీర్ఘ సిరీస్ షెడ్యూల్‌ను దృష్టిలో పెట్టుకొని కేఎల్ రాహుల్ మైదానాన్ని వీడాడు. మరోవైపు విరాట్ కోహ్లికి కూడా గాయమైందని ఆస్ట్రేలియా మీడియా పేర్కొంది. అంతేగాక మిస్టరీ గాయం కోసం కోహ్లి స్కానింగ్‌కు కూడా వెళ్లాడని రాసుకొచ్చింది. అయితే కోహ్లి బాగున్నాడని, అతని విషయంలో ఎలాంటి ఆందోళన అవసరం లేదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.కాగా, వ్యక్తిగత కారణాలతో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పెర్త్ టెస్టుకు దూరమవుతున్నాడని ప్రచారం సాగుతున్న వేళ కీలక ఆటగాళ్లు గాయాలపాలవ్వం టీమిండియా శిబిరంలో ఆందోళన కలిగిస్తోంది. రోహిత్ స్థానంలో కేఎల్ రాహుల్ బదులుగా గిల్‌ను ఓపెనర్‌గా పంపాలని సూచనలు వస్తున్న వేళ.. గిల్‌కు గాయమవ్వడం గమనార్హం. అయితే గురువారమే రితికా పండంటి మగబిడ్డక జన్మనివ్వడంతో రోహిత్ తొలి టెస్టుకు అందుబాటులో ఉండే అవకాశమూ ఉంది.

**ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ షెడ్యూల్**

నవంబర్ 22-26: తొలి టెస్టు- పెర్త్ (ఉదయం 7.30)
డిసెంబర్ 06-10: రెండో టెస్టు (డే/నైట్)- అడిలైడ్ (ఉదయం 9.30)
డిసెంబర్ 14-18: మూడో టెస్టు- బ్రిస్బేన్ (ఉదయం 5.50)
డిసెంబర్ 26-31: నాలుగో టెస్టు- మెల్‌బోర్న్ (ఉదయం 5 గంటలకు)
జనవరి 03-08: అయిదో టెస్టు- సిడ్నీ (ఉదయం 5 గంటలకు).

# మైక్ టైసన్‌ను మట్టి కరిపించిన 27 ఏళ్ల యూట్యూబర్



యూట్యూబర్ బాక్సర్‌గా మారిన 27 ఏళ్ల జేక్ పాల్ ప్రముఖ బాక్సర్‌లలో ఒకరైన 58 ఏళ్ల మాజీ హెవీవెయిట్ ఛాంపియన్ మైక్ టైసన్‌ను ఓడించాడు. డల్లాస్ కౌబాయ్స్ హెూమ్ గ్రౌండ్‌లో ఈ మ్యాచ్ జరిగింది. 27 ఏళ్ల జేక్ పాల్ కీలక మ్యాచ్‌లో టైసన్‌ను ఓడించాడు ఏకగ్రీవ నిర్ణయంతో జేక్ పాల్ గెలిచాడు. మ్యాచ్ ఆశించిన స్థాయిలో ఉత్కంఠగా సాగలేదు. మ్యాచ్‌కు ముందు ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కానీ, మ్యాచ్ తర్వాత ఇద్దరూ ఒకరినొకరు గౌరవించుకోవడం కనిపించింది. ఆఖరి గంట మోగడానికి ముందు, పాల్ కూడా టైసన్‌కు వంగి గౌరవం ఇచ్చాడు. న్యాయనిర్ణేతలు 80-72, 79-73, 79-73 తేడాతో జేక్ పాల్‌ను విజేతగా ప్రకటించారు. టైసన్ ప్రారంభంలో దూకుడు వైఖరిని అవలంభించాడు. కొన్ని మంచి పంచ్‌లు చేశాడు, కానీ మిగిలిన సమయంలో టైసన్ పెద్దగా దాడి చేయలేకపోయాడు. 58 ఏళ్ల టైసన్ తన 20 ఏళ్ల కెరీర్‌లో మొదటి సారి ప్రొఫెషనల్ ఫైట్‌లో పెద్దగా ఏమీ ప్రభావం చూపలేకపోయాడు. ఆరంభం తర్వాత పాల్ మరింత దూకుడుగా కనిపించాడు, కానీ అతని పంచ్‌లు అంత ప్రభావవంతంగా లేవని నిరూపించాడు. ఇద్దరి మధ్య వయసు తేడా స్పష్టంగా కనిపించింది.బౌట్ అనంతరం మైక్ టైసన్, జేక్ పాల్ మామూలుగానే అభివాదం చేసుకున్నారు. ఇదిలా ఉండగా.. 2005లో కెవిన్ చేతిలో ఓటమి తర్వాత మైక్ టైసన్ ప్రొఫెషనల్ బాక్సింగ్‌కు గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పుడు జరిగిన బౌట్‌లో తలపడటం కోసం మైక్ టైసన్ సుమారు రూ.168 కోట్లు, జేక్ పాల్ దాదాపు రూ.337 కోట్లు పొందనున్నట్లు సమాచారం. ఈ పోరాటం వాస్తవానికి జూలై 20న జరగాల్సి ఉంది, అయితే టైసన్ అనారోగ్యం కారణంగా దానిని వాయిదా వేయాల్సి వచ్చింది. టైసన్ కడుపులో పుండుతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరాడు.

ఆదివారం 17 నవంబర్ 2024

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News






## ఇక నుంచి ఆ పాత్రలకు దూరం!

ఇటీవల విడుదలైన 'లక్కీ భాస్కర్' చిత్రంతో మంచి విజయాన్ని దక్కించుకుంది పంజాబీ భామ మీనాక్షి చౌదరి. గృహిణి పాత్రలో ఆమె అభినయం అందరినీ ఆకట్టుకుంది. అయితే గత కొంతకాలంగా వరుసగా భార్య పాత్రల్లో నటిస్తున్నానని, కొంతకాలం పాటు ఆ తరహా క్యారెక్టర్స్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నానని చెప్పింది మీనాక్షి చౌదరి. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ "లక్కీ భాస్కర్' చిత్రంలో నా నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. అయితే కొంతమంది మాత్రం కెరీర్ ఆరంభంలో హౌస్‌వైఫ్ పాత్రలు చేయకపోవడమే బెటర్ అని, అందుకు చాలా సమయం ఉందని సలహా ఇచ్చారు. ఎవరి అభిప్రాయాలు ఎలా ఉన్నా నేను ఆ క్యారెక్టర్‌ను ఎంతగానో ఇష్టపడి చేశాను. అయితే రాబోవు కొన్నేళ్ల పాటు ఆ తరహా క్యారెక్టర్స్ చేయొద్దని నిర్ణయించుకున్నా. త్వరలో నేను ఓ యాక్షన్ సినిమా చేయబోతున్నా. అందులో పోలీస్ క్యారెక్టర్‌ను పోషిస్తున్నా. కెరీర్‌లో తొలిసారి పోలీస్ అధికారి పాత్రను చేయడం ఎక్సైయిటింగ్‌గా అనిపిస్తున్నది. నన్ను సరికొత్త ఇమేజ్‌లో ఆవిష్కరించే చిత్రమవుతుంది' అని చెప్పింది.

## ఆఫర్ ఇస్తానంటే.. వార్నింగ్ ఇచ్చి వచ్చేశా..? కావ్యా థాపర్

టాలీవుడ్ బిజీ హీరోయిన్స్‌లో కావ్యా థాపర్ ఒకరు. ఓటీటీ మూవీ 'ఏక్ మినీ కథ' ఆమె తొలిహిట్ కాగా, ఫస్ట్ థియేటర్ హిట్ 'ఊరుపేరు భైరవకోన'. పూరీ జగన్నాథ్ 'డబుల్ ఇస్మార్ట్', రవితేజ 'ఈగల్', గోపీచంద్ 'విశ్వం' సినిమాలతో బిజీ హీరోయి-న్‌గా అవతరించింది కావ్యా థాపర్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన చేదు అనుభవం గురించి ఆమె మాట్లాడుతూ 'నేను నటిని కావడం మా నాన్న కల. ఆ కల నిజం చేయడానికే మోడలింగ్‌లోకి అడుగుపెట్టా. మోడల్‌గా వచ్చిన గుర్తింపే, తర్వాత కాలంలో నన్ను హీరోయిన్‌ని చేసింది. కెరీర్ పరంగా ఇప్పుడు సంతృప్తిగా ఉన్నా. భవిష్యత్ కూడా ఆశాజనకంగానే ఉంది. అయి-నతే, నాకు ఈ స్థాయి తేలిగ్గా రాలేదు. కెరీర్ ప్రారంభంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా. మోడలింగ్ చేస్తున్న కొత్తలో ఓ వ్యక్తి ఆఫర్ ఇస్తానని నన్ను తన ఆఫీస్‌కి పిలిచాడు. తీరా వెళ్లాక, 'కమిట్మెంట్ ఇస్తే నాలుగు యాడ్స్ ఆఫర్ ఇస్తా..' అన్నాడు. నాకు అలాంటివి ఇష్టం ఉండదనీ, మరోసారి పిలవొద్దని వార్నింగ్ ఇచ్చి తిరిగొచ్చేశాను. గ్లామర్ ఫీల్డ్‌లో ఇలాంటివి సహజమని అప్పుడే అర్థమైంది. అందుకే.. బలహీనతలకు దూరంగా.. ఆత్మగౌరవంతో ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నా. దేవుడి దయవల్ల ఆ తర్వాత నాకు అలాంటి అనుభవాలేం ఎదురుకాలేదు.'అంటూ చెప్పుకొచ్చింది కావ్య థాపర్.





## నవ్వుతో హద్దులు చెరిపేయ్యాలి... శ్రీలీల

పుష్ప 2'లో ఐటమ్ సాంగ్‌కి శ్రీలీల 5కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నదని ఫిల్మ్ వర్గాల్లో టాక్. ఆమె డ్యాన్సింగ్ టాలెంట్‌కి అదేం పెద్ద ఎక్కువ కాదని శ్రీలీల అభిమానులు సోషల్ మీడియా వేదికగా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే.. 'ది వైల్డ్ చైల్డ్' పేరుతో శ్రీలీల సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోషూట్ ప్రస్తుతం తెగ వైరల్ అవుతున్నది. ఇది కేవలం ముఖ హావభావాలకు సంబంధించిన ఫొటోషూట్ కావడం విశేషం. ఈ ఫొటోషూట్‌లో శ్రీలీల తన అందమైన కళ్లను, అంతకంటే అందమైన తన నవ్వునూ ఎలియేట్ చేస్తూ తెగ సందడి చేసింది. 'అందంగా నవ్వాలి.. హద్దులు చెరిపేయాలి.. వాలుగా చూడాలి.. కవ్వింతగా కనుసైగ చేయాలి..' ఇలా కొటేషన్స్ ఇస్తూ.. దానికి తగ్గట్టు క్లోజ్ ఎక్స్‌ప్రెషన్స్‌తో శ్రీలీల కనిపించిన తీరుకు అభిమానులు ఫిదా అయిపోతున్నారు. ఇక శ్రీలీల సినిమాల విషయానికొస్తే.. ఆమె ఐటమ్ నంబర్ చేసిన 'పుష్ప 2' వచ్చే నెల 5న విడుదల కానుంది. అదే నెల 25న క్రిస్మస్ కానుకగా నితిన్ 'రాబిన్‌హుడ్'తో ప్రేక్షకులను పలకరించనుంది శ్రీలీల. ఇక రవితేజ 'మాస్ జాతర' ఎలాగూ ఉంది. పవన్‌కల్యాణ్ 'ఉస్తాద్ భగత్‌సింగ్'లో కూడా శ్రీలీలే వన్ ఆఫ్ ది హీరోయిన్. వీటితోపాటు తమిళ్‌లో కూడా ఓ సినిమా చేస్తున్నదని సమాచారం.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986